# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM


అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 248, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 22 - నవంబర్ - 2024


## 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి'.. అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్ :ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తర ప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు మిగతా..2లో

## అమెరికాను వణికిస్తున్న బాంబ్ సైక్లోన్ ఎంత భయంకరంగా ఉందో చూస్తారా?




- భయంకరంగా సుడులు తిరుగుతున్న తుపాను
- అమెరికా ప్రజలను భయపెడుతున్న భారీ వర్షాలు
- ఆరు లక్షల ఇళ్లకు కరెంట్ కట్
- పశ్చిమ, వాయువ్య అమెరికాలో దారుణ పరిస్థితులు
- బ్రిటీష్ కొలంబియా, కెనడాపైనా తుపాను ప్రభావం
- కెనడాలో 2.25 లక్షల ఇళ్లకు పవర్ కట్

## కొండా సురేఖ వ్యాఖ్యలతో నాగార్జున కుటుంబం మానసికంగా కుంగిపోయింది: న్యాయవాది

- పరువు నష్టం కేసులో వాదనలు వినిపించిన నాగార్జున తరపు న్యాయవాది
- మంత్రి పదవిలో ఉండి అలాంటి వ్యాఖ్యలు సరికాదని వెల్లడి
- కొండా సురేఖ కచ్చితంగా క్రిమినల్ చర్యలకు అర్హురాలేనని స్పష్టీకరణ




## 5 లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం.. గత ప్రభుత్వంలో ఐటీ కంపెనీల్లో వాటాలు అడిగారు: నారా లోకేశ్



- వైసీపీ హయాంలో రాష్ట్రానికి ఒక్క కంపెనీ కూడా రాలేదన్న లోకేశ్
- ఐటీ కంపెనీల్లో వాటాలు అడిగే పరిస్థితి తీసుకొచ్చారని మండిపాటు
- ఇలా అయితే రాష్ట్రానికి కంపెనీలు ఎలా వస్తాయని ప్రశ్న

## సర్పంచుగా పోటీకి వారు కూడా అర్హులే.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం!




2లో

హైదరాబాద్ : మరికొద్ది నెలల్లోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే పంచాయతీల్లో పాలన ముగిసి ఏడాది సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ వినూత్న ఆలోచన చేస్తున్నట్లుగా టాక్ నడుస్తోంది. / పంచాయతీ చట్టం ప్రకారం.. ఇప్పటివరకు ఇద్దరు పిల్లలు ఉన్న వారు మాత్రమే సర్పంచులుగా పోటీ చేసేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతం చట్టం ప్రకారం జూన్ 1, 1995 తరువాత మూడో సంతానం ఉన్న వ్యక్తులు పోటీ చేసేందుకు అనర్హులుగా పరిగణించబడ్డారు. దాంతో ముగ్గురు పిల్లలు ఉన్న వారంతా మిగతా..2లో

# ట్రెడిషన్ మారుస్తున్న బాబు...

# వైసీపీని కాదని జనసేనకు చాన్స్ ?


2లో

- ఏపీలో కీలక పదవులు అన్నీ భర్తీ చేసుకుంటూ వస్తున్న కూటమి ప్రభుత్వం కీలకమైన ప్రజా పద్దుల సంఘం చైర్మన్ పదవిని కూడా భర్తీ చేయాలని చూస్తోంది
- చట్ట సభల సంప్రదాయాలను పక్కన పెట్టి ప్రభుత్వంలో ఉన్న పక్షానికి చెందిన వారికి ఈ పదవి ఇవ్వడం తొలిసారి అవుతుంది



అమరావతి : చట్ట సభలలో కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి. వాటి ప్రకారమే సభలు నడుస్తూ ఉంటాయి. అయితే ఆ సంప్ర దాయాలను పాటించాలా వద్దా అన్నది పాలకుల ఇష్టం మీద ఆధారపడి ఉంటుంది. ఇదిలా ఉంటే ఏపీలో కీలక పదవులు మిగతా..2లో

## గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు: సీఎం చంద్రబాబు




- రాయలసీమ అభివృద్ధికి గత ప్రభుత్వం చీమంత కృషి కూడా చేయలేదన్న చంద్రబాబు
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- శాసన సభలోసీఎం చంద్రబాబు ప్రసంగం

# మరీ ఇంత పెద్ద మాట

# అవసరమా సీఎం రేవంత్?

- గొప్ప మనసుతో ఏపీలో పార్టీ దెబ్బ తింటుందని తెలిసినా.. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు
- 'అభివృద్ధిని అడ్డుకునేందుకు చూస్తే.. జైలు ఊచలు లెక్క బెట్టాల్సి వస్తుంది' అంటూ ఆసక్తికర హెచ్చరిక
- మీ కొడుకు ఖాకీ అంగీ వేసుకుంటే.. ఆటో రాముడవుతారా?" అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు



2లో

హైదరాబాద్ : అధికారం చేతికి వస్తే చాలు.. మాటలు కోటలు దాటతాయి. ఈ తీరుకు ఎవరు మినహాయింపు కాదు. ఇప్పుడు అలాంటి వ్యాఖ్యలే వచ్చాయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి నుంచి. తాజాగా వరంగల్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి మిగతా..2లో


## అమెరికాలో కేసు ఎఫెక్ట్... అదానీని అరెస్ట్ చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్



2లో

- అదానీని ప్రధాని మోదీ కాపాడుతున్నాడని విమర్శ
- తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలని డిమాండ్
- శీతాకాల సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్న రాహుల్ గాంధీ

అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలతో అదానీపై అమెరికాలో కేసు నమోదైంది.




## రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు... బీజేపీ నేత వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు

- ఎన్నికల ప్రచారంలో రిజర్వేషన్లు ఎత్తేస్తారని ప్రచారం చేశారని పిటిషన్
- పరువు నష్టం కేసు వేసిన బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు
- వెంకటేశ్వర్లు వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌పై మిగతా..2లో

## మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా? : చంద్రబాబుపై జగన్ ఆగ్రహం



- తల్లి, చెల్లి పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం
- చంద్రబాబు ఎప్పుడైనా తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని ప్రశ్న
- తల్లిదండ్రులకు కనీసం రెండు పూటలూ భోజనం పెట్టాడా? అన్న జగన్

అమరావతి : మా కుటుంబంలో విభేదాలు ఉన్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా... తల్లి, చెల్లి పేరుతో రాజకీయం ఎందుకు చేస్తున్నారు? అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా..2లో

# దేశ రాజధానిగా హైదరాబాద్



2లో

- కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ వ్యాఖ్యలతో మళ్లీ తెరపైకి
- ఢిల్లీలో వాయు కాలుష్యం
- పరాకాష్టకు చేరుకోవడంతో నెట్టింట చర్చ
- సరిహద్దులో కాకుండా నడిబొడ్డులో ఉండటం రక్షణపరంగా సురక్షితం
- భూకంపాల జోన్‌లో లేకపోవడం, అంబేద్కర్ ప్రతిపాదించడం ప్లస్‌పాయింట్లుగా అభిప్రాయం

హైదరాబాద్ : దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలనే చర్చ అప్పుడప్పుడు తెరపైకి రావడం కొత్తేమి కాదు. రెండో రాజధానిగా కాకుండా ఈసారి ఏకంగా దేశ రాజధానిగా హైదరాబాద్ ఉండటం అన్ని విధాలుగా యోగ్యదాయకమని తాజాగా మరోసారి చర్చకు వచ్చింది. ఈసారి ఈ చర్చకు కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర బిందువు కావడం విశేషం. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య కారకాలు ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న నేపథ్యంలో 'ఢిల్లీ ఇంకా దేశ రాజధానిగా కొనసాగడం అవసరమా?' అని కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ మిగతా..2లో

# దేశ రాజధానిగా హైదరాబాద్



మొదటి పేజి తరువాయి

తాజాగా ట్వీట్ చేశారు. 'ప్రపంచంలో రెండవ అత్యంత కలుషిత నగరమైన ఢాకా కంటే ఢిల్లీలో పరిస్థితి ఐదు ఎక్కువ. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారింది. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. నవంబర్ నుంచి జనవరి మధ్య ఈ నగరం నివాసయోగ్యం కాదు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా కొనసాగించాలా?' అని శశి థరూర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలే ప్రస్తుతం నెట్టింట దేశ రాజధానిపై చర్చకు దారితీసింది. ఢిల్లీ కాకుండా దేశ రాజధానిగా ఏది ఉంటే బాగుంటుందన్న చర్చ జోరుగా సాగుతుండగా మెజార్టీ నెటిజన్లు హైదరాబాద్ అయితే బాగుంటుందని పలు కారణాలు చూపుతూ మొగ్గు చూపుతున్నారు.

హైదరాబాద్ ఎందుకు యోగ్యకరం?

దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలన్న చర్చ స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే వచ్చింది. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ స్వయంగా తెరపైకి తీసుకవచ్చారు. తన 'థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్' అనే పుస్తకంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని అంబేద్కర్ ప్రతిపాదించారు. దీనికి కొన్ని బలమైన కారణాలను కూడా ఆయన చూపారు. భారత దేశానికి శత్రు దేశాలైన పాకిస్తాన్, చైనా సరిహద్దులకు హైదరాబాద్ నగరం సుదూరంగా ఉండటం దేశ భద్రతాపరంగా అనువైన ప్రాంతమని ఆయన పేర్కొన్నారు. అలాగె హైదరాబాద్ నగరం అన్ని సీజన్లకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ అంశం రాష్ట్ర విభజన సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరైన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ ఆ సందర్భంగా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా అంబేద్కర్ ప్రతిపాదించిన విషయాన్ని ఆయన గుర్తు చేసినప్పుడు కూడా ఈ చర్చ జరిగింది. అనంతరం మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు కూడా ఎప్పటికైనా హైదరాబాద్ దేశానికి రెండో రాజధానిగా అవుతుందన్న నమ్మకం తనకు ఉందంటూ ప్రకటన కూడా చేశారు. ఇలా అడపాదడపా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న చర్చ ఎల్లప్పటికీ లైవ్‌గా కొనసాగుతూనే వస్తోంది. కాంగ్రెస్ నేత శశి థరూర్ ఏకంగా దేశ రాజధానిగా ఢిల్లీని ఇంకా కొనసాగించాలా? అని చర్చకు తెరతీయడం తో ఈసారి హైదరాబాద్ రెండో రాజధానిగా కాకుండా ఏకంగా దేశ రాజధానిగా చేస్తే బాగుంటుందని మెజార్టి నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సుముఖంగా లేని రాజకీయ పార్టీలు

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎ స్ పార్టీ కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ, హైదరాబాద్ బేసుడ్ ఎంఐఎం పార్టీ హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న ప్రతిపాదన పట్ల సముఖంగా లేవు. ఒకవేళ అదే జరిగితే హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం అవుతుందని, అప్పుడు హైదరాబాద్ పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్తుందని, అప్పుడు ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న వంటి ఇబ్బందులే వస్తాయని తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలు జంకుతున్నాయి. కాగా ఈ సారి చర్చకు తెరదీసింది కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ కావడంతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

### నాగ్‌పూర్, చెన్నై పేర్లు కూడా..

ఇలా ఉండగా హైదరాబాద్ కాకుండా దేశ రాజధానిగా నాగ్‌పూర్, చెన్నై, బెంగళూర్‌ను చేయాలని కొందరు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఆర్ఆర్ఎస్‌కు హెడ్ క్వార్టర్ అయిన నాగపూర్‌ను రాజధానిని చేయాలని బీజేపీ అనుకూల నెటిజన్లు సూచిస్తున్నారు. మరి కొందరు చెన్నై అయితే బాగుంటుందని, కొందరు బెంగళూర్ బాగుంటుందని సూచిస్తున్నారు. అయితే చెన్నైకి వరద ముప్పు, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని, ఇవేవి లేని హైదరాబాద్ అయితే అన్ని విధాల అనుకూలమని మెజార్టీ నెటిజన్లు మొగ్గు చూపుతున్నారు.

## 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి'.. అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు. బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు. ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేతి వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని మంగళవారం కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవడానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. నవంబర్ 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

## అమెరికాను వణికిస్తున్న బాంబ్ సైక్లోన్ ఎంత భయంకరంగా ఉందో చూస్తారా?

అమెరికాను వణికిస్తున్న 'బాంబ్ సైక్లోన్' ఉపగ్రహం కంటికి చిక్కింది. తుపాను తీవ్ర రూపం దాల్చుతూ పసిఫిక్ మహాసముద్రం వాయవ్య ప్రాంతానికి సమీపిస్తున్న అద్భుతమైన దృశ్యాన్ని ఉపగ్రహం చిత్రీకరించింది. తుపాను భయంకరంగా సుడులు తిరుగుతుండడం ఈ వీడియోలో కనిపించింది. తుపాను కారణంగా వాషింగ్టన్‌లోని లిన్‌వుడ్‌లో చెట్లు విరిగిపడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. భారీ వర్షాలు భయపెడుతుండగా, విపరీతంగా కురుస్తున్న మంచు కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రభావం ఆరు లక్షల ఇళ్లపై పడింది. వాషింగ్టన్, ఓరెగావ్, కాలిఫోర్నియాలో వ్యాపారాలు దెబ్బతిన్నాయి. స్కూళ్లు మూతపడ్డాయి. తుపాను కారణంగా పశ్చిమ, వాయవ్య అమెరికాలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. బాంబ్ సైక్లోన్ ప్రభావం కెనడా, బ్రిటిష్ కొలంబియాపైనా పడింది. కెనడాలోని పసిఫిక్ తీర ప్రాంతంలో 2.25 లక్షల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.ద

## కొండా సురేఖ వ్యాఖ్యలతో నాగార్జున కుటుంబం మానసికంగా కుంగిపోయింది: న్యాయవాది

హైదరాబాద్ : తెలంగాణ మంత్రి కొండా సురేఖ కామెంట్స్ వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా కుంగిపోయిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. మంత్రిపై నాగార్జున వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో ఈరోజు విచారణ జరిగింది. నాగార్జున దావా వేయడంతో కొండా సురేఖ తరపు న్యాయవాది గురుప్రీత్ సింగ్ కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈరోజు విచారణ జరిగింది. నాగార్జున తరఫున అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని కోర్టుకు తెలిపారు. ఆ తర్వాత సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో మంత్రి పెట్టిన పోస్టును న్యాయవాది చదివి కోర్టుకు వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కొండా సురేఖ కచ్చితంగా క్రిమినల్ చర్యలకు అర్హురాలు అన్నారు. ఈ కేసులో నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు ఇప్పటికే నమోదు చేసింది. ఆ తర్వాత కొండా సురేఖ కౌంటర్ దాఖలు చేశారు. నాగార్జునపై వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖ... ఆ తర్వాత క్షమాపణలు కోరుతూ ట్వీట్ కూడా చేశారు. తన వ్యాఖ్యల వల్ల మీరు గానీ, మీ అభిమానులు గానీ మనస్తాపానికి గురైతే బేషరతుగా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని, అన్యదా భావించవద్దని కొండా సురేఖ ఎక్స్ వేదికగా ఆ రోజే క్షమాపణలు చెప్పారు. ఈ ట్వీట్‌ను న్యాయవాది ఈరోజు కోర్టులో చదివి వినిపించారు.

## 5 లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం.. గత ప్రభుత్వంలో ఐటీ కంపెనీల్లో వాటాలు అడిగారు: నారా లోకేశ్


అమరావతి : ఐదేళ్లలో ఏపీలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో 150 కంపెనీల ద్వారా 50 వేల మందికి ఉద్యోగాలను కల్పించామని చెప్పారు. అనేక సదస్సులు ఏర్పాటు చేసి విశాఖపై దృష్టి పెట్టామని... భూములు కేటాయించి పరిశ్రమలకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ముందుచూపుతో ఆనాడు డేటా సెంటర్ పాలసీని తీసుకొచ్చి అదానీ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతా ఆగిపోయిందని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో 2019 నుంచి 2024 మధ్యలో ఒక్క కాంక్లేవ్ కూడా జరగలేదని... రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని లోకేశ్ విమర్శించారు. గతంలో హైదరాబాద్ లో రేస్ జరిగిందని... అలాంటి రేస్ ఏపీలో ఎప్పుడు నిర్వహిస్తారని అడిగిన ప్రశ్నకు... అప్పటి మంత్రి కోడి.. గుడ్డు పెట్టలేదని సమాధానమిచ్చారని ఎద్దేవా చేశారు. ఆరోజు నుంచి ఐటీ మంత్రి ఇలా ఉంటారా? అని ఏపీకి అవమానం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాను పలు కంపెనీలను కలిశానని... గత ప్రభుత్వంలో వాటాలు అడిగారని వారు చెప్పారని లోకేశ్ తెలిపారు. ఐటీ కంపెనీల్లో కూడా వాటాలడిగే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. ఇలా అయితే రాష్ట్రానికి కంపెనీలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. తాము ఐటీ కంపెనీలతో సమావేశమయ్యామని... వారి సమస్యలను తెలుసుకున్నామని చెప్పారు. చంద్రబాబు చొరవ కారణంగా ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా ఐటీ రంగంలో 20 శాతం మంది తెలుగువాళ్లు కనిపిస్తున్నారని... ఇది మనకు గర్వకారణమని అన్నారు.

## గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు: సీఎం చంద్రబాబు

అమరావతి : ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అసెంబ్లీలో ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదని విమర్శించారు. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతామని స్పష్టం చేశారు. "రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. గతంలో చేశాం... మళ్లీ చేసి చూపిస్తాం. రాయలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే. నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళితే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు ఏడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ వస్తుంది. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐసర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సిడీ ఇచ్చాం... కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. తిరుపతి హార్డ్ వేర్ హబ్ గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చేందుకు 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలను బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని వివరించారు.

## రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు... బీజేపీ నేత వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు

మొదటి పేజి తరువాయి



ఈరోజు నాంపల్లి హైకోర్టులో విచారణ జరిగింది. బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లను ఎత్తేస్తారని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు వెళ్లారు. సీఎంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆ పిటిషన్?లో కోరారు. ఈ నేపథ్యంలో ఈరోజు వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.ఈ ఏడాది మే నెలలో జరిగిన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారం వల్ల తమ పార్టీకి నష్టం జరిగిందని బీజేపీ నేతలు మండిపడ్డారు.ఈ క్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తప్పుడు ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. మే 4వ తేదీన కొత్తగూడెం సభలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు. బీజేపీ నేత పరువు నష్టం దావా నేపథ్యంలో కోర్టు రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది.

## సర్పంచుగా పోటీకి వారు కూడా అర్హులే.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం!

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయలేకపోయారు. అలా చాలా మంది పోటీకి దూరంగా ఉండిపోయారు. దీంతో ఈ చట్టానికి సవరణ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నట్లుగా తెలిసింది. ఈ చట్ట సవరణ ప్రకారం ఇకపై ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారు కూడా లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించనుంది. ఈ నిబంధనను తొలగించాలని చట్టం నుంచి సవరణ చేసేందుకు సీఎం సానుకూలంగా ఉన్నారని తెలుస్తోంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చట్ట సవరణ చేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్, కౌన్సిలర్‌గా అందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లుగా తెలుస్తోంది. ముందుగా సమగ్ర కుటంబ రాజకీయ, ఆర్థిక సర్వే పూర్తి చేయబోతున్నారు. ఆ వెంటనే, బీసీ జనాభా లెక్కింపు, రిజర్వేషన్లను ఫైనల్ చేయబోతున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీ, మున్సిపల్ చట్టాలను సవరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. దీంతోపాటే గత ప్రభుత్వం సర్పంచులపై వేటు వేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించింది. దానిని కూడా తొలగించాలని ముఖ్యమంత్రి ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచులపై కలెక్టర్లు వేటు వేసే నిబంధనను తొలగించబోతున్నారన్న టాక్ నడుస్తోంది.

## ట్రెడిషన్ మారుస్తున్న బాబు... వైసీపీని కాదని జనసేనకు చాన్స్ ?

మొదటి పేజి తరువాయి

అన్నీ భర్తీ చేసుకుంటూ వస్తున్న కూటమి ప్రభుత్వం కీలకమైన ప్రజా పద్దుల సంఘం చైర్మన్ పదవిని కూడా భర్తీ చేయాలని చూస్తోంది. దీనినే ఇంగ్లీష్ లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అని అంటారు. పీఏసీ చైర్మన్ పదవిని సాధారణంగా ప్రతిపక్షానికి ఇస్తారు. వారికి ఎంత బలం అన్నది కూడా అక్కడ చూడరు. ఎందుకంటే ఇదంతా పారదర్శకంగా ఉండాలేనే ఈ ఆనవాయితీని పెట్టారు. ప్రభుత్వం ప్రతీ రంగంలో పెట్టే ఖర్చులు చేసే కేటాయింపులు వీటి మీద ప్రతిపక్షమే మధింపు చేస్తే ఇంకా బలంగా నివేదిక ఉంటుందన్న ఉద్దేశ్యంతో వారికే ఆ పదవిని కట్టబెడతారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ పదవిని ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి ఇచ్చారు. ఆయన టీడీపీ ఎమ్మెల్యే. ఇక అంతకు ముందు 2014లో ఈ పదవిని వైసీపీకి చెందిన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ఇచ్చారు. ఇపుడు చూస్తే సంప్రదాయం ప్రకారం వైసీపీకి ఇవ్వాలి. కానీ వైసీపీ సభకే హాజరు కావడం లేదు అని అంటున్నారు. ఇక చూస్తే పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో ఉభయ సభల నుంచి మెంబర్స్ ఉంటారు. అలా కనుక ఆలోచిస్తే వైసీపీకి 30 మందికి పైగా ఎమ్మెల్సీలు కౌన్సిల్ లో ఉన్నారు. అలాగే అసెంబ్లీలో 11 మంది కలుపుకుని 40 పై దాటి ఉంటారు. సో అలా వైసీపీకి ఈ పోస్ట్ ఇవ్వడం నూరు శాతం కరెక్ట్. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో శాసన సభ, శాసన మండలి సభ్యులు కూడా ఉంటారు. అలాగే చైర్మన్ గా విపక్ష నేతకు చాన్స్ ఇచ్చినా అన్ని పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కూడా మెంబర్స్ గా ఉంటారు.పేఏసీ చైర్మన్ కీలకమైన పదవి, కేబినెట్ హోదా ఉన్న పోస్ట్. ఇప్పటికే శాసనమండలిలో వైసీపీకి ఒక కేబినెట్ పోస్ట్ బొత్స సత్యనారాయణ రూపంలో దక్కింది. మరో పోస్ట్ కూడా దక్కే అవకాశాలు ఉన్నాయి. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం ఆలోచించే విధానం మీదనే అది ఆధారపడి ఉంటుందని అంటున్నారు. పీఏసీ చైర్మన్ పదవిని కూటమి వైసీపీకి ఇస్తుందా అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే వైసీపీ అసెంబ్లీకి రావడం లేదు, ఏ ప్రతిపక్షం వ్యవహరించని తీరులో ఆ పార్టీ విధానం ఉందని అంటున్నారు. దాంతో పాటుగా కూటమిలో ఉన్న జనసేనకు ఈ పదవి ఇవ్వాలని కూటమి పెద్దలు భావిస్తున్నారు అని టాక్ అయితే నడుస్తోంది. జనసేనకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. డిప్యూటీ స్పీకర్ చాన్స్ కూడా వదులుకుంది. మరో కేబినెట్ పోస్ట్ కనుక ఇవ్వాలీ అనుకుంటే పీఏసీ చైర్మన్ పదవిని మించి లేదు. అయితే ప్రతిపక్షానికే ఈ పదవి అన్నది ఆనవాయితీ. మరి కూటమిలో ఉన్న జనసేన ప్రభుత్వ పక్షం అవుతుంది కానీ ప్రతిపక్షం కాదు కదా అన్న కొత్త చర్చ కూడా ఉంది. అయితే వైసీపీ తీరుతో పాటు ఏపీ రాజకీయాలు సాగుతున్న విధానం చూసిన వారికి ఇవేమీ పెద్దగా ఆశ్చర్యం పరచేవి కావని అంటున్నారు. సో ఈ పదవిని జనసేనకు ఇచ్చినా వైసీపీ కూడా చేసేది ఏమీ ఉండదని అంటున్నారు. ఇక అసెంబ్లీలో బలాబలాలు బట్టి ఈ పదవిని ఇవ్వాలని అనుకుంటే జనసేనకు 21 సీట్లు ఉన్నాయి కాబట్టి ఇస్తున్నామని చెప్పుకోవచ్చు. అయితే శాసన మండలి సభ్యులకూ చైర్మన్ పదవి ఇవ్వవచ్చు అని కూడా అంటున్నారు. అలా చూస్తే వైసీపీ మొత్తం బలం ముందే చెప్పుకున్నట్లుగా 40 కి పై దాటుతుంది. కానీ ఈ లెక్కలు ఏవీ రాజకీయ లెక్కల ముందు సరిపోవు కాబట్టి జనసేనకే పీఏసీ పోస్ట్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. అలా జరిగితే కనుక చట్ట సభల సంప్రదాయాలను పక్కన పెట్టి ప్రభుత్వంలో ఉన్న పక్షానికి చెందిన వారికి ఈ పదవి ఇవ్వడం తొలిసారి అవుతుంది. సో జనసేనకే ఎక్కువ చాన్స్ ఉందని అంటున్న నేపథ్యంలో ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది.ద

## అమెరికాలో కేసు ఎఫెక్ట్... అదానీని అరెస్ట్ చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో రాహుల్ గాంధీ ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... అదానీ అమెరికా, భారత్ చట్టాలను ఉల్లంఘించినట్లుగా తేలిపోయిందన్నారు. మోదీ-అదానీ బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమని వ్యాఖ్యానించారు. అమెరికాలో కేసు నేపథ్యంలో తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. అదానీ తన అవినీతి ద్వారా దేశాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. అదానీని అరెస్ట్ చేయడంతో పాటు ఆయనను కాపాడుతున్న సెబి చీఫ్ మాధభి పురి బచ్‌పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అయినా అదానీ అరెస్ట్ కాదని కచ్చితంగా చెప్పగలనని... ఎందుకంటే ఆయనను మోదీ కాపాడుతున్నారని ఆరోపించారు. కాగా, భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గౌతమ్ అదానీ, మరో ఏడుగురు కలిసి అధికారులకు లంచం ఆఫర్ చేసినట్లుగా అమెరికాలో కేసు నమోదైంది. రూ.2,000 కోట్లకు పైగా లంచం ఇవ్వజూపినట్లు అమెరికాలోని బ్రూక్లిన్‌లోని ఫెడరల్ కోర్టు అభియోగాలు మోపింది. అలాగే, బ్యాంకులు, ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు యత్నించినట్లు అమెరికా ఎఫ్‌బీఐ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణల నేపథ్యంలో అదానీ షేర్లు భారీగా పతనమయ్యాయి.

## మరీ ఇంత పెద్ద మాట అవసరమా సీఎం రేవంత్?

మొదటి పేజి తరువాయి

విజయోత్సవ సభలో ప్రసంగించిన సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వను. ఆయనను ఓడిస్తానని చెప్పాను. ఓడించాను. పార్లమెంటులో బీఆర్ఎస్ కు గుండు సున్నా వస్తుందని చెప్పాను. వచ్చేలా చేశాను. వరం గల్ గడ్డ మీద నుంచి కేసీఆర్ కు చెబుతున్నా. మీ పార్టీని మళ్లీ మొలవనివ్వను. మా కార్యకర్తల పౌరుషమా? మీ కుట్రలు.. కుతంత్రాలా? తేల్చుకుందాం' అంటూ సీరియస్ వ్యాఖ్యలు చేశారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. వరంగల్ బహిరంగ సభలోని తన ప్రసంగంలో తన మాటల తూటాల్ని గులాబీ బాస్ కేసీఆర్ మీదనే కాదు.. కేంద్ర మంత్రి.. బీజేపీ నేత కిషన్ రెడ్డి.. ప్రధాని నరేంద్ర మోడీ మీదా ఎక్కు పెట్టటం గమనార్హం. ఫాంహౌస్ లో పడుకుంటే.. మీ సంగతి నాకు తెలియదని అనుకుంటున్నారేమో. మీ ఉపాయం.. ఉబలాటం.. అన్నీ తెలుసు. అన్నింటికీ నా దగ్గర మందు సిద్ధంగా ఉంది. మళ్లీ చెబుతున్నా. అసెంబ్లీకి రండి. మాట్లాడదాం. తేలుద్దాం. ఇన్ని రోజులూ కిషన్ రెడ్డిపై ఉన్న ఆ గౌరవం పోయింది. సబర్మతీని గుజరాత్ లో మోడీ డెవలప్ చేస్తే ఆయన చప్పట్లు కొట్టారు. మూసీని డెవలప్ చేస్తామంటే అడ్డం పడుతున్నారు" అంటూ మండిపడ్డారు. మోడీకి కిషన్ రెడ్డి గులామునేనని కిషన్ రెడ్డి అంటున్నారని.. అదే సమయంలో తనను సోనియమ్మకు గులామువా? అని ఆయన తనను ప్రశ్నిస్తున్న విషయాన్ని ప్రస్తావించిన సీఎం రేవంత్.. "1200 మంది బిడ్డల ఆత్మబలిదానాలు జరిగినా, 60 ఏళ్ల ఆకాంక్ష అయినా తెలంగాణ రాకపోవటంతో.. కన్నతల్లిగా.. గొప్ప మనసుతో ఏపీలో పార్టీ దెబ్బ తింటుందని తెలిసినా.. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. ఆమె కాళ్లు కడిగి.. నెత్తి మీద చల్లుకోవటానికి మేమందరం సిద్ధంగా ఉన్నాం. ఇది ఆత్మగౌరవంగా భావిస్తున్నాం. ఇప్పటికైనా మీ పాపాలు కడుక్కోవటానికి రండి. సోనియమ్మ కాళ్లు కడిగి.. మనిద్దరం నెత్తి మీద చల్లుకుందాం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పార్లమెంటులో కించపరిచిన మోడీకి గులాములైతే.. తెలంగాణలో ఉండటానికి మీకు అర్హత లేదు. గుజరాత్ కే వెళ్లండి. మీకు ఉద్యోగం ఇచ్చింది మోడీ కాదు. సికింద్రాబాద్ ప్రజలు. వారికి కృతజ్ఞతగా ఉండండి. ఈ రోజు కాళోజీ ఉండి ఉంటే.. ఈ ప్రాంత ఆత్మగౌరవాన్ని కాపాడలేని కిషన్ రెడ్డి.. కేసీఆర్ లను పొలిమేరలు దాటే వరకూ తరమాలని చెప్పి ఉండేవారు' అంటూ విరుచుకుపడ్డారు. తన ప్రసంగంలో భాగంగా అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత కేసీఆర్ తీరుపై విమర్శనాస్త్రాల్ని సంధించారు. వరుసగా మూడుసార్లు ప్రతిపక్షంలోనే ఉండి.. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ గురించి ప్రస్తావించారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేత పాత్ర ఎలా నిర్వహించాలో రాహుల్ గాంధీని చూసి నేర్చుకోవాలన్న రేవంత్ రెడ్డి.. "నిజంగానే ప్రజలు కష్టాల్లో ఉంటే.. మీరు ఫాంహౌస్ లో ఏం చేస్తున్నారు? మీరు ప్రజల్లో రాకపోగా.. వారిద్దర్నీ పంపుతున్నారు. వారు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. ఆటో డ్రైవర్లతో ధర్నా చేయిస్తారా? మీ కొడుకు ఖాకీ అంగీ వేసుకుంటే.. ఆటో రాముడవుతారా?" అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. వరి వేసుకుంటే ఉరే నని కేసీఆర్ ఒకప్పుడు అన్నారని.. ఈ రోజు తెలంగాణ 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల టన్నుల ధాన్యాన్ని పండించినట్లుగా పేర్కొన్నారు. 'స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలోనూ.. తెలంగాణలోనూ ఇంత పంట ఎప్పుడూ రాలేదు. మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా అందిస్తున్నాం. ఇవన్నీ కోల్పోయినట్టా? అని కేసీఆర్ ను తాను అగుడుతున్నట్లుగా చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్. అందుకే.. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని.. అన్నీ చర్చిద్దామన్నారు. ప్రతిపక్షాలు కుట్రలు.. కుతంత్రాలకు పాల్పడి.. అక్రమ సంపాదనతో కిరాయి మనుషులని తీసుకొచ్చినా తాము వాటిని ఛేదిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్.. 'అభివృద్ధిని అడ్డుకునేందుకు చూస్తే.. జైలు ఊచలు లెక్క బెట్టాల్సి వస్తుంది' అంటూ ఆసక్తికర హెచ్చరిక చేశారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరన్న సీఎం రేవంత్.. తమ మంత్రివర్గంలో కొండా సురేఖ.. సీతక్కలకు ప్రముఖ స్థానాన్ని ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. 'ఇది ఆడబిడ్డల రాజ్యమని ధైర్యంగా చెప్పుకునే అవకాశం ఇప్పుడు శచ్చింది. సౌర విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. తమ ప్రభుత్వం కొలువు తీరిన పది నెలల్లోనే విప్లవాత్మక పథకాల్ని అమలు చేస్తున్నట్లుగా చెప్పిన ఆయన.. 'పది నెలల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6,333 మంది ఉద్యోగాలు సాధించారు" అని పేర్కొనటం గమనార్హం.

## మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా? : చంద్రబాబుపై జగన్ ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తన సోదరి షర్మిలపై బాలకృష్ణ తప్పుడు ప్రచారం చేయించలేదా? అని ప్రశ్నించారు. ఐటీడీపీ పేరుతో తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై, తన తల్లిపై, తన చెల్లిపై అసభ్య పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్రా రవీందర్ రెడ్డి పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబూ... నీ తల్లిదండ్రులెవరో ప్రజలకు చూపించావా?**

చంద్రబాబు ఎప్పుడైనా తన తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మానవతా విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రాజకీయంగా ఎదిగిన తర్వాత ఆయన తన తల్లిదండ్రులతో కలిసి ఉన్నారా? కనీసం వారికి రెండు పూటలా భోజనం పెట్టి వారిని సంతోషంగా ఇంటికి పంపించారా? వారు చనిపోతే కనీసం తలకొరివి పెట్టాడా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఏమైనా చేస్తాడని, ఏ గడ్డి అయినా తింటాడని, ఏ అబద్ధమైనా ఆడుతాడని, ఏ మోసమైనా చేస్తాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు మరో పదేళ్లు సీఎంగా ఉంటారన్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా... ఎవరు సీఎంగా ఉంటారనే విషయం వారు చేసే మంచి పనుల మీద ఆధారపడి ఉంటుందన్నారు. పనులు చేసినవారిని ప్రజలు ఆశీర్వదిస్తారని అభిప్రాయపడ్డారు.

# 26న కలెక్టరేట్ల వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ధర్నా




రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఈనెల 26న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు నీలాద్రి రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన రెంటచింతలలో రైతు కూలీ సంఘం,ఏపీఎఫ్టీయూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా ప్రచార ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో ధర్నా ఆవశ్యకతను వివరిస్తూ వారు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నేతలు రాంబాబు, పాలకుర్తి సత్తెయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతులపై ముప్పేట దాడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతులను వ్యవసాయానికి దూరం చేసేలా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రైతుల ఆందోళన ఫలితంగా వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేయమని, రైతు డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. గత ఆరేళ్లుగా దేశంలోని రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలుచేసి, రైతులకు గుర్తించిన 52 పంటలకు మద్దతు ధర ప్రకటించి చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఉద్యమం సందర్భంగా మోడీ ఇచ్చిన హామీ మేరకు మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసి రైతులను ఆదుకోవాలని, కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టే నాలుగు లేబర్ కోడ్ లు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశ సంపదను కొల్లగొట్టి సంపన్న వర్గాలకు దోచిపెడుతోందని వారు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 26న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ వద్ద ధర్నాలు, ప్రదర్శనలు, సభలు నిర్వహిస్తున్న దృష్ట్యా రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యలమంద,ఏసు, సురభి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పై విద్యార్థులకు అవగాహన సదస్సు



చంద్రశేఖరపురం - మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో సైబర్ నేరాలు ,గంజాయి,డ్రగ్స్ దుర్వినియోగం ,మహిళలు బాలికలపై నేరాలు,మరియు రోడ్డు ప్రమాదాలు నివారణ పై విద్యార్థులకు గురువారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్



ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బీమ్లా నాయక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్దులు సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్దులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అలాగే చేడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి మి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు.ప్రతి ఒక్కరూ బైకు నడిపేటప్పుడు హెలిమెంట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం యస్ ఐ ఆర్ సుమన్ ,వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి రఘుపతి,ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్,అధ్యాపకులు,విద్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.

# చెనికల వెంకటేశ్వరరావును పరామర్శించిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఉప సర్పంచ్ చెనికల వెంకట స్వామి సోదరుడు చెనికల వెంకటేశ్వరరావు విజయవాడలోని రూపా ఆర్థోపెటిక్ కార్పొరేట్ హాస్పిటల్లో మోకాలు ఆపరేషన్ చేయించుకున్నారు. గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హాస్పిటల్ కి వెళ్లి చెనికల వెంకటేశ్వరరావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య చెనికల మాల కొండయ్య (పెద్దాయన) బొడ్డు రవి పరామర్శించిన వారిలో ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు పాకల విద్యార్థులు



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పాకల విద్యార్థిని ,విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వివిఎస్ ప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయి జూడో ఎంపిక కార్యక్రమంలో అండర్ -19 విభాగంలో వివిధ వెయిట్ కేటగిరిలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య తెలిపారు.బాలికల విభాగంలో 1) కె.లేఖనందన(-36) 2)సి.హెచ్. సుస్మిత(-40) 3)వి.హిమశ్రీ (-44) 4)వి.కీర్తి (-48) 5) కె.దీపిక (-52) 6)వి.శ్రావణి (-57) 7)కె.మేరీ స్వీటీ(-63) 8) వి.అంకమ్మ (-70) బాలుర విభాగంలో 1) ఈశ్వర్ కుమార్ (-40) 2) ఎ.థామస్ (-45) 3) పి.ఉదయ్ కుమార్ (-50) 4) కె.యాదగిరి (-55) 5)వి.దిలీప్ (-60) 6)వి.ప్రశాంత్ 7)ఎనోష్ (-81)కేజిల విభాగంలో ఎంపికైనారు. వీరు ఈనెల 23నుంచి 24 వ తేదీ వరకు తిరుపతి జిల్లా రేణిగుంటలో జరిగే జూడో పోటీలలో పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులను గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎరిక్షన్ బాబు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారు బాధితులు ఆరోపణ



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారయణ (శుభోదయం న్యూస్): ప్రకాశంజిల్లా యర్రగొండపాలెంలో టీడీపీ కార్యకర్త ఎన్టీఆర్ విగ్రహానికి తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య యత్నం చేయడం సంచలనంగా మారింది. వెంటనే స్థానికులు గమనించి కాపాడడంతో టీడీపీ కార్యకర్త బొందలపాటి



నాగేంద్ర బతికి బయట పడ్డాడు. ఆతరువాత నాగేంద్ర మళ్ళీ లారీ క్రిందకు దూరి ఆత్మహత్యాయత్నం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకుని హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులులారీ క్రింద ఉన్న యువకుని బయటకు లాగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంతకు ముందు, టీడీపీ కార్యకర్త నాగేంద్ర మాట్లాడుతూ టీడీపీ ఇంచార్జి ఏరిక్షన్ బాబు ఉద్యోగాలు టీడీపీ కార్యకర్తలకు ఇవ్వకుండా వైసీపీ వాళ్లకు అమ్ముకుంటున్నారని 20 సంవత్సరాలుగా టీడీపీ పార్టీలో ఉన్నవారిని పట్టించుకోవాడం లేదని వైసీపీ వాళ్లకు పనులు చెస్తు చిన్న చితక ఉధ్యోగాలను అమ్ముకుంటున్నారని అరోపించారు, విషయం తెలుసుకొని వచ్చిన భార్య చెన్నమ్మ భర్త పరిస్దితి చూసి రోదిస్తూ ఇదంత తెలుగుదేశంపార్టీ ఇంచార్జీ ఎరిక్షన్ బాబు నిర్వకమని, భర్త తో కలిసి ఆరోపించారు, బాధితుడు నాగేంధ్రం ఎరిక్షన్ బాబును బండాభూతులు తిడుతూ ఎక్కడో కనిగిరి నుంచి వచ్చిన నువు ఇక్కడ ఇంచార్జీగా పనికే రావంటు నినదించాడు.

# కృషి విజ్ఞాన కేంద్రం "సామూహిక పౌష్టికాహార పెరటి తోటల వలన బోలెడు ప్రయోజనాలు"




సింగరాయకొండ, మండల రిపోర్టర్ -( పసుమర్తి జాలయ్య):- కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త బి. నీహారిక సింగరాయకొండ మండలం నందు కలికివాయ మరియు బింగినపల్లి గ్రామాలలో మహిళలకు మరియు రైతులకు సామూహిక పౌష్టికాహార పెరటి తోటల పెంపకం మీద ప్రథమ శ్రేణి ప్రదర్శన ఇచ్చారు. శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి అధిక పోషకాలు కలిగిన సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యాంగ 100 గ్రాముల తాజా పండ్లు, 400 గ్రాముల కూరగాయలు మరియు ఆకుకూరలు ప్రతిరోజూ తీసుకోవడం వలన శరీరానికి కావలసిన సూక్ష్మ పోషకాలు సమ పాలనలో అందుతాయని తెలియజేశారు. అలాగే రోగనిరోధక శక్తి మెరుగు చెంది అనేక జీవన శైలి వ్యాధులను (గుండ జబ్బులు, మధుమేహం, కీల నొప్పులు, కాన్సర్లు) అరికట్ట వచ్చు అను తెలియజేశారు. పౌష్టికాహార పెరటి తోటల వలన స్థానికంగా పండించే తాజా పండ్లు మరియు కూరగాయలు ఎల్లపుడూ అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో బాగంగా 6 రకాల పండ్ల మొక్కలు మరియు 8 రకాల కూరగాయ విత్తనాలను గ్రామీణ మహిళలు మరియు పిల్లల ఆరోగ్య భద్రత కొరకు ఇంటి పేరిటీలో సాగు చేసుకొన కు మరియు తాజా పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు ఎల్లపుడూ అందుబాటులో ఉండటంకు పంపిని చేశారు. ఈ పండ్ల మొక్కలను మరియు కూరగాయలను ఎటువంటి రసాయన ఎరువులు మరియు పురుగు మందులు లేకుండా సేంద్రీయ పద్ధతిలో సాగు చేసుకునే మెళకువలు ఏ.పి.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది వెంకట రమన (ఎస్.డి.ఎ.), సుమతీ (ఐ.సి.ఆర్.పి.) మరియు సుహాసిని (ఐ.సి.ఆర్.పి.) వారి సాంకేతిక సహాయంతో తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం. కావున ప్రతి రోజు సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన తాజా పండ్లు మరియు కూరగాయలు తిని ఆసుపత్రులకు తరచుగా వెళ్ళకుండా ఆరోగ్యవంతమనిన జీవితం గడపాలని తెలియజేశారు.

# షాపుల నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

ఎం బీమా నాయక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పామూరు

టి కిషోర్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ పామూరు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని వివిధ రకాల వ్యాపారం నిర్వహించే యజమానుల తో పామూరు సర్టి ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు గురువారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 100 మంది వ్యాపార నిర్వహకులు హాజరు కావడం జరిగింది.



### సిసి కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి

ఆధునిక యుగంలో విపరీతంగా పెరిగిన టెక్నాలజీతో రోజురోజుకి రకరకాల మోసాలు చేసే వ్యక్తులు సమాజంలో అత్యధికంగా తారసపడడం నిత్య కృత్యమైంది. వ్యాపారులను కొత్త టెక్నాలజీతో మోసం చేయడం ప్రతిరోజు మనం టీవీల్లో పేపర్ లో చూస్తున్నందువల్ల ప్రతి వ్యాపారి ముందస్తు జాగ్రత్తగా షాపుల వద్ద రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం తప్పనిసరి అని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో ఎప్పటికప్పుడు కస్టమర్లు ను గమనించుకునే అవకాశం ఉందని, ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించడానికి వీలవుతుందని వారన్నారు.

### ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దు

ముఖ్యంగా వ్యాపారులు అడ్వర్టైజ్మెంట్ బోర్డులను రోడ్లపై ఉంచడం వలన ద్విచక్ర వాహనదారులకు పాదచారులకు ఇబ్బందికరంగా ఉన్నందున బోర్డులను వీలైనంతవరకు ట్రాఫిక్ కు ఆటంకం కలగని విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అరుణమ్మకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మహిళా నేతలు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన ఆవుల అరుణమ్మకు శుభాకాంక్షలు తెలిపిన ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలానికి చెందిన




టిడిపి మహిళా నేతలు మాగంటి శాంతి, వేమూరి భాగ్యలక్ష్మి, నాదెండ్ల రమాదేవి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, వరికుంటపాడు మండలం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆవుల అరుణమ్మను పదవి వరించింది అని అన్నారు. ఈ సందర్భంగా వారందరికీ ఉదయగిరి నియోజకవర్గ టిడిపి మహిళల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారన్నారు.

# సేఫ్ ఇండియా- రోడ్ సేఫ్టీ కార్యక్రమంపై అవగాహన కల్పించిన ఎస్సై టి కిషోర్ బాబు





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ నందు స్మార్ట్ లివింగ్ కార్యక్రమం లో భాగంగా సేఫ్ ఇండియా రోడ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ కుమార్,




శ్రీ చైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ జిలాని భాషలు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అని, ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నడుచుకోవాలని వారు సూచించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధులలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగిశెట్టి కిషోర్, స్మార్ట్ లివింగ్ ఇన్చార్జి గుత్తి మహి రాయల్, కె.వి.ఆర్, పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య పరీక్షలను (రక్తనాళాల) సద్వినియోగం చేసుకోండి

డివి మనోహర్ మాజీ సర్పంచ్ పామూరు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని పద్మావతి అతిథి గృహమునందు ఉచిత రక్తనాళాల పరీక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని పామూరు మాజీ సర్పంచ్, సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక పద్మావతి అతిథి గృహమునందు ఆయన అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తనాళాలు ఉబ్బడం, లోతైన శిర రక్తం గడ్డ కట్టడం వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు గా ఈ పరీక్షలు నిర్వహించాలంటే 5 వేలకు పైన ఖర్చవుతుందని, ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతుడికి సైకిల్ బహుకరించిన ప్రధానోపాధ్యాయురాలు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి గుబిలి తరుణ్ తేజ కు సైకిల్ ను (సైకిల్ ధాత పి స్నేహలత) బహుమతిగా అందించిన ప్రధానోపాధ్యాయురాలు బి రమాదేవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం, క్రమశిక్షణ, పెద్దలను, గురువులను గౌరవించడం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పి స్నేహలత, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి 565, 167బి రెండు కలిసే కూడలి ప్రమాదకరం





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): జాతీయ రహదారి 565,167 బి కలిసే కూడలి నెల్లూరు రోడ్డు నందు మలుపు చిన్నదిగా ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా కూడలి లో పాత రోడ్డును (నెల్లూరు వైపు వెళ్ళు) కూడా కలుపుకొని రోడ్డు నిర్మిస్తే బావుంటుందని పలువురు గ్రామస్తులు తెలిపారు. గతంలోనే ఈ ప్రాంతంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగినట్లు వారు తెలిపారు. ఇప్పుడు ఇంకా ఎక్కువగా వాహనాల రద్దీ ఉండడం ఖాయం కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరిని వారన్నారు.

## నాగవర పమ్మ దేవస్థానాన్ని పరిశీలించిన డి.ఎస్.పి



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : బోగోలుమండలంతాళ్లూరుకువెళ్ళురోడ్డు మార్గం సమీపంలోని శ్రీవారిపాదాలుగుడిలోఈనెల20వ తేదీ గురు_తెలియని వ్యక్తులుదేవుడిపటాలనుదగ్ధంచేసినసంఘటనకు సంబంధించి బొడ్డుప్రభాకర్ రెడ్డి ఇచ్చినఫిర్యాదుమేరకు కావలిడిఎస్పి శ్రీధర్ విచారణచేపట్టాడు. విచారణలోభాగంగాగురువారంకావలి సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావుతోకలిసిసంఘటనాస్థలాన్ని పరిశీలించాడు. జరిగిన సంఘటన ఆకతాయిలపనా? ఉద్దేశ్య పూర్వకంగాజరిగిందా!అనేఅంశాలపైవిచారిస్తున్నామన్నారు.దేవుని పటాలనుదగ్ధంచేసి భక్తులమనోభావాలకుభంగంకలిగించిన వ్యక్తులను విడిచిపెట్టమని త్వరలోనే అరెస్టుచేస్తామన్నారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలి

### యర్రగొండపాలెం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిలక అనిల్ కూమార్



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారయణ (శుభోదయం న్యూస్): ఎన్నికల ముందు అమలుకాని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలని యర్రగొండపాలెం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిలక అనిల్ కూమార్ డిమాండ్ చేసారు. యర్రగొండపాలెం పట్టణంలోని గాయిత్రి థియోటర్ దగ్గరి తన క్యాంపుకార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ పున0నిర్మాణంకోసం పాటు పడతానని నియోజక వర్గంలో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెస్తనన్నారు. ప్రస్తుతం దేశం పరిస్థితి రాష్ట్రం పరిస్థితులు భాగాలేవని దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవస్యం అవసరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షహొదాలోకి రాభోతుందని ,వైఎస్ఆర్సీపీ పనిఅయిపోయిందని షర్మిల నాయకత్వంలో పనిచెయడానికి వైఎస్ఆర్ సీపీ నాయకులు కాంగ్రెస్ లోకి రాబోతున్నారని తెలిపారు, ఈ కార్యాక్రమంలో రువ్వల శీను తదితరులు ఉన్నారు.

## సైబర్ క్రైమ్ పట్ల మరియు అనుచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి సింగరాయకొండ సిఐ




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ సీఐ , ఎస్సై మరియు పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో సింగరాకొండ గ్రామంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ క్రైమ్, మహిళలు మరియు విద్యార్థులపై జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాలు మరియు మాదకద్రవ్యాలు వాడకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది.

### సైబర్ క్రైమ్స్ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు

ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్త పాటించడం, ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్ అకౌంట్ లకు వచ్చే అనుమానిత లింక్స్, మెసేజ్లు పట్ల జాగ్రత్త వహించడం,బ్యాంక్ సిబ్బంది అని చెప్పి ఫోన్ చేసి ఓటీపీలు అడిగే వారిపట్ల జాగ్రత్త వహించాలి,అనుమానిత వ్యక్తులకు ఫోన్లు మరియు ఏటీఎం కార్డులు ఇవ్వకుడదు,పోలీస్ ఆఫీసర్స్ అని చెప్పి, మీపై కేసులు ఉన్నాయని చెప్పి వచ్చే ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలి. మహిళలు మరియు విద్యార్థులపై జరుగుతున్న నేరాలపై పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు మహిళలపై ,విద్యార్థులపై జరిగే నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి,అపరిచిత వ్యక్తుల వల్ల బాధపడుతున్న బాధితులు ధైర్యంగా జరిగిన విషయం గురించి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయవలెను,మహిళలు మరియు విద్యార్థులు బయటకు పని మీద వచ్చినపుడు అపరిచిత వ్యక్తుల వాహనాలు ఎక్కటం గాని వారితో సెల్ఫీ లు దిగటం వంటి వాటికీ దూరంగా ఉండాలి,మహిళలు మరియు విద్యార్థులు పనిమీద బయటకు వచ్చిన సమయంలో వారి యొక్క సమాచారంను ఇంట్లోని వ్యక్తులకు తెలియపరచవలెను.రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలుప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి ఉండాలి, ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చేయకూడదు,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి వాటి గురించి అవగాహన కలిగి ఉండాలిమాదక ద్రవ్యాల పై వాడకం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలుమాదకద్రవ్యాలు కలిగి ఉండటం మరియు రవాణా చేయటం చట్టపరమైన నేరం,మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిసిన యెడల స్థానిక పోలీస్ స్టేషన్ నందు తెలియపరచవలెను,మాదకద్రవ్యాలు రవాణా చేయు వ్యక్తులకు సహకారం అందించకూడదు మరియు అటువంటి వ్యక్తులకు దూరంగా ఉండవలెను,మాదకద్రవ్యాల వాడకం వలన జరిగే ఇబ్బందులపై అవగాహన కలిగి ఉండాలి.

# ప్రకాశం జిల్లా ఒంగోలులో సైన్స్ సెంటర్ మరియు ప్లానిటోరియం ఏర్పాటుపై శాసన సభలో ప్రకటన చేయాలి

### జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా కమిటీ సభ్యులు కొల్లా మధు, కంచర్ల వెంకటేశ్వర్లు, చిట్టెం వెంకటేశ్వర్లు, చిన్నాజీ, గయాజ్, ధనుంజయ్, వెంకటేశ్వర్లు, అడుసుమల్లి రంగారావు విజ్ఞప్తి



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లాలో సైన్స్ సెంటర్ మరియు ప్లానిటోరియం ఐదు సంవత్సరాల క్రితం ఆమోదించడం జరిగింది నోటి దాక అన్నం ముద్ద వచ్చినట్లు వచ్చి క్రింద పడిపోయింది .ఈ ఐదు సంవత్సరాలు ఒక్క అడుగు కూడ పడలేదు ఇప్పుడు మరల కొత్త కూటమి ప్రభుత్వం రావడం జరిగింది . అందులో సైన్స్ %ు% టెక్నాలజీ శాఖ జనసేన అధినేత గౌ.శ్రీ పవన్ కళ్యాణ్ గారికి రావడం జరిగింది ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ప్రకాశం జిల్లా విద్యార్థులు ,ప్రజలకు ఆనందం నమ్మకం వచ్చింది మరల ఈ ప్రాజెక్టు వస్తుంది అని. ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో గతంలో సైన్స్ సెంటర్ %ు% ప్లానిటోరియం ఏర్పాటు కోసం మాజీమంత్రి వర్యులు గౌ.శ్రీ. శిద్దా రాఘవరావు గారు ఒక్క మంచి ప్రయత్నం చేస్తేరు . 2018 సంవత్సరం లో శంకుస్థాపన ప్రస్తుతం ముఖ్యమంత్రి గౌ.శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారు చేసేరు . 20 కోట్లు కేటాయించారు అయితే ఎన్నికల తరువాత కొత్త ప్రభుత్వం వచ్చింది . గతంలో మాజీమంత్రి వర్యులు శ్రీ .బాలినేని శ్రీ నివాసులు గారు నిర్వహించారు కానీ ఈ శాఖ మీద అవగాహన లేదు కారణం అర్జీ ఇస్తే ఏంది ఇది అడగడం జరిగింది మీ శాఖ లో అంశం అని చెప్పడం జరిగింది అలాగే ప్రముఖ ఆంగ్ల పత్రిక జిల్లా స్టాప్ రిపోర్టర్ గారు కూడ అడగడం జరిగింది ఉపయోగం లేకుండా పోయింది. ఇపుడు ఉప ముఖ్యమంత్రి గౌ.శ్రీ .పవన్ కళ్యాణ్ గారు నిర్వహిస్తున్నారు. ఒక్క సారి ఉప ముఖ్యమంత్రి గౌ.శ్రీ . పవన్ కళ్యాణ్ గారు , విద్యా శాఖ మంత్రి వర్యులు గౌ.శ్రీ. నారా లోకేష్ గారు వారి ఇరువురు దృష్టి కి తీసుకొని రాగలిగితే బాగుంటుంది అని ఈ శాఖ ఆయన పరిదిలో ఉంది . గతంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒంగోలు పర్యటన సందర్భంగా ఈ అంశంపై అర్జీలు కూడ ఇవ్వడం జరిగింది అలాగే శ్రీ నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా కూడ ఇద్దరూ నాయకులకు కలిసి ఇవ్వడం జరిగింది ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ నుంచి . ఒంగోలు నగరంలో సైన్స్ సెంటర్ ప్లానిటోరియం ఏర్పాటు కోసం ఈ క్రింది అంశాలను ఒక్క సారి చదవగలిగితే ఎందుకు ఈ ప్రాజెక్టు అవసరం అనేది ఒక్క అవగాహన వస్తుంది. తిరుపతిలోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని పంచుతోంది. జీవ, రసాయనిక, భౌతిక, గణిత, ఖగోళ శాస్త్ర విశేషాలతో విద్యార్థుల మేథస్సుకు పదును పెడుతున్న విజ్ఞాన గని ఈ సైన్స్ సెంటర్.దేశంలో ఉన్న 65 విజ్ఞాన కేంద్రాలలు ఉన్నాయి .రీజనల్ సైన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గ్యాలరీలు విద్యార్థుల మేథస్సును పెంపొందిస్తూ సైన్స్‌పై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. పాపులర్ సైన్స్, ఫన్ సైన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీ, భ్రమ, మన జ్ఞానేంద్రియాలు, మన విశ్వం వంటి గ్యాలరీలతో పాటు హిస్టారిక్ పార్క్‌,లైఫ్ పార్క్, సైన్స్ ఫర్ నక్షత్రశాల త్రీడీ సినిమా సైన్స్ గ్యాలరీలు ఆకట్టుకుంటున్నాయి.అవగాహన సదస్సులు తోశాస్త్రవేత్తలు సైన్స్‌పై పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. పుస్తకాల్లో చూసి చదవడం కన్నా ప్రయోగాత్మకంగా చేయించడం తో విద్యార్థు ల్లో దాగి ఉన్న ప్రతిభ కనబరుచు గలుగుతున్నా రు.స్కై అబ్జర్వేషన్‌కు సంబంధించి తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో అధునాతనమైన టెలిస్కోప్ పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిలో ముఖ్యంగా సెలస్ట్రాన్ టెలిస్కోప్ అనే పరికరాన్ని రూ.10 లక్షల వ్యయంతో కొనుగోలు చేశారు. ఇది పరావర్తన సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. నక్షత్రాలు, గ్రహాలు, తోకచుక్కలు, ఉల్కాపాతాలు, దగ్గరగా స్పష్టంగా చూడడానికి ఉపయోగపడతాయి. ఇందులో లెన్స్ గ్లాస్‌ను అమర్చారు. జీస్ టెలిస్కోప్ ఇది వక్రీభవన సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. దీనిలో ఉన్న కటకాల ద్వారా గ్రహాలు, తోకచుక్కలు, గెలాక్సీలను దగ్గరగా పరీక్షించవచ్చు. మూడవది బైనాకులర్ టెలిస్కోప్ రెండు కళ్ళతో విశ్వంలోని నక్షత్రాలను, గ్రహాలను దగ్గరగా స్పష్టంగా చూడడానికి వీలుంటుంది. దీని విలువ రూ.10వేల వరకు ఉంటుంది. ఇటువంటి నాలుగు సరికొత్త టెలిస్కోపులను రీజనల్ సైన్స్ సెంటర్‌లో అందుబాటులో ఉంచారు.2017 మే 21న ప్రారంభించిన సరికొత్త సృజనాత్మక సామర్థ్య కేంద్రం (ఇన్నోవేషన్ స్పేస్), నక్షత్ర ప్రదర్శనశాలలు ప్రాంతీయ విజ్ఞాన కేంద్రానికి కొత్త శోభను తెచ్చాయి. ఈ నక్షత్ర ప్రదర్శనశాలలో డిజిటల్ ప్లానిటోరియం, అంతరిక్ష, ఖగోళ విజ్ఞానానికి సంబంధించిన అనేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇన్నోవేషన్ స్పేస్‌లో గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, రోబోటిక్స్ నానో సైన్స్ వంటి విషయాలపై సజనాత్మక పరిశోధనలు చేసేందుకు విద్యార్థులకు, పరిశోధకులకు ప్రయోగపరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు చెత్త నుంచి సంపదను తయారు చేయడం వంటి వాటిపై కూడా విద్యార్థులకు నైపుణ్యాలను పెంచడానికి దోహదపడే విజ్ఞానాన్ని సైన్స్ సెంటర్ నుండి పొందవచ్చు. అంతరిక్షం అనేది అన్ని శాస్త్రాలతో మిళితమైంది. కాంతిని కొలవడం నుంచి భౌగోళిక స్వరూపం వరకు అన్నిశాస్త్రాలతో అంతరిక్షానికీ సంబంధం ఉంది.విద్యార్థులు భావి భారత సైంటిస్ట్‌లుగా వెలుగొందాలంటే మన విశ్వంలోని అన్ని అంశాలపై పట్టు సాధించాలి.సైన్స్ సెంటర్ నిర్మాణం పూర్తిచేసుకుని అందుబాటులోకి వస్తే ఎన్నో సైన్స్ అద్భుతాలను వీక్షించవచ్చు. ఇటువంటి గొప్ప సౌకర్యాన్ని వందల సంఖ్యలో విద్యాలయాలు, వేల సంఖ్యలో విద్యార్థులు ఉన్న ప్రకాశం జిల్లా పొందాలని అందరూ ఎదురుచూస్తున్నారు శాసన సభలో ప్రకటన కోసం . ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు లో సైన్స్ సెంటర్ మరియు ప్లానిటోరియం ఏర్పాటుకు కృషి చేయాలని గౌ.శ్రీ పవన్ కళ్యాణ్ గారికి , గౌ.శ్రీ .నారా లోకేష్ గారికి ఇద్దరూ కి విజ్ఞప్తి చేస్తున్నారు విద్యార్థులు .సోమవారం నెల్లూరు జిల్లా శ్రీ హరి కోట లోని షార్ లో ఇస్రో సెంటర్ అంతరిక్ష వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి గౌ శ్రీ. కె.పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు .రాబోయే కాలంలో శాస్త్రవేత్తలు గా కావాలసిన

విద్యార్థులు పాల్గొన్నారు స్వయంగా చూస్తేరు సైన్స్ సెంటర్స్ మరియు ప్లానిటోరియంలు రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన జడ్పిటిసి కస్తూరి రెడ్డి



కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాద్ రావు, (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితిపై కాసేపు




చర్చించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి , మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి ని కలిశారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ యవ నాయకులు సంగటి మహేంద్ర రెడ్డి, సైకం ఏడుకొండలు, మిట్ట రమేష్ రెడ్డి,మహానది రెడ్డి పాల్గొన్నారు.

## చోడవరంలో అనధికార మద్యం స్వాధీనం



కావలి: (శుభోదయం న్యూస్) : జలదంకిమండలం చోడవరంలో అనధికారమద్యంకలిగిఉన్న సూరేవెంకటేశ్వర్లురెడ్డినిఅరెస్టుచేసి 108మి.లీ 14 బ్రాందీ బాటిళ్ళలను స్వాధీనంచేసుకున్నట్లు కావలి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాసులు తెలిపాడు. కొంతకాలంగా అనుమతులులేకుండా అనధికారం మద్యంఅమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో గురువారంతన సిబ్బందితోకలిసి మెరుపుదాడి నిర్వహించామన్నారు. దాడులలో తాముగుర్తించినమద్యంబాటిళ్లను సీజ్ చేసి అమ్మకందారులను అరెస్టుచేశామన్నారు. కావలి సర్కిల్ పరిధిలోఅనుమతులు లేకుండా మద్యంవిక్రయాలు కొనసాగించిన, నిబంధనలకు విరుద్ధంగాప్రవర్తించిన వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామనితెలిపారు. పై దాడులలోకావలిఎక్సైజ్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## దిశా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించిన మందకృష్ణ మాదిగ



ఖమ్మం జిల్లా ప్రతినిధి - వేల్పుల మురళి (శుభోదయం న్యూస్): వికలాంగుల హక్కుల పోరాట సమితి చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలపడానికి వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దిశా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించి వారి మనలను



పొందాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి రణదేవ్ , మేనేజ్మెంట్ మేకర్ సుగుణారావు (న్యాయవాది) ఘనంగా శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుండె పాక నరసయ్య, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు , తూరుగంటి అంజయ్య , బచ్చల కూర వెంకటేశ్వరరావు , నూకల నాగేశ్వరరావు , గోవింద నాగేశ్వరరావు , సామిన బోయిన రమేష్ , రాకేష్ , అనిల్ మరియు దిశా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పేకాట శిబిరాలపై దాడి. పలువురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు.



సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య ( శుభోదయం న్యూస్ ):- సింగరాయకొండ మండల పరిధిలోని సోమరాజు పల్లి ఎస్సీ కాలనీలో పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఆరుగురుని అదుపులకు తీసుకొని వారి వద్ద నుండి 1720 రూపాయలను స్వాధీనం పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేంద్ర మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని తెలిపారు. ఏ స్థాయి వ్యక్తులైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంలో ఏఎస్ఐ మహబూబ్ బాషా, కానిస్టేబుళ్లు సుమన్, తిరుపతి స్వామి, విజయ్, రమణ లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాల కల్పనపై ఆదేశాలు



రేగొండ, మండలం రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నివిధమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రాల ఇంచార్జీలదేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇంచార్జీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే, ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘం లో ఆరబోసిన ధాన్యం రాసులను పరిశీలించి, తేమ శాతాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, రైతు సహకార సంగం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఏసీఎస్ సీఈఓ జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గువ్వ మొగిలి కుటుంబాన్ని పరామర్శించిన భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడూనూతుల నిశిధర్ రెడ్డి



రేగొండ, మండలం రిపోర్టర్ -మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలోఈరోజు కనికపర్తి గ్రామానికి చెందిన గువ్వా మొగిలి గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి గారు వారి యొక్క చిత్రపటానికి పూలమాల వెలిసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించి వారి యొక్క కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తోడుగా ఉంటామని గువ్వా మొగిలి గారి కుమారులను ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ గారు మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు మండల ఉపాధ్యక్షులు జాలిగాపు రాజయ్య గారు సాధు దేవేందర్ గారు మధు గారు రాకేష్ గారు తదితరులు వున్నారు.

## దేశంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం
## కేంద్రమంత్రి నిముబెన్ జయంతిబాయి బంబానియా



రేగొండ, మండలం రిపోర్టర్:-మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో

దేశంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే బిజెపి లక్ష్యం మని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయి బంబానియా అన్నారు.రేగొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యా, ఆరోగ్య, రైతుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి 8వ తరగతి విద్యార్థులచే బయాలజీ పాఠాన్ని చదివిపించి, మంచిగా చదివారని అభినందించారు. పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు.అంగన్ వాడి కేంద్రంలో మంత్రి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా మాతా శిశు ఆరోగ్యానికి, పిల్లల విద్యకు ప్రాధాన్యతనిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషన్ 500 యాస్పిరేషన్ బ్లాకులను ప్రకటించినట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి చేరువవ్వాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించి ప్రతి రోజు ఎంత మంది వైద్య సేవలకు వస్తుంటారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి మాతా శిశు మరణాలు లేకుండా మొదటి దశ నుండే గర్భిణీల నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రూపిరెడ్డి పల్లి రైతులతో ముకాముఖీ నిర్వహించారు. రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు చేయాలని సూచించారు. రైతులు భూ సార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనల తో భూ సారాన్ని బట్టి పంటల సాగు చేయడంతో పాటు అధిక దిగుబడు లు సాదించాలన్నారు. రైతులు పంట ఉత్పత్తులు గిట్టుబాటు ధరలకు విక్రయించడానికి అవసరమైన సి డబ్ల్యుసి కేంద్రాలను అందుబాటులో కి తేవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహా ముత్తరాం, పలిమెల మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ మండలాల్లో వ్యవసాయ, విద్యా, వైద్య, డిఆర్డీఏ, ఉద్యాన, సంక్షేమ శాఖలకు పారామీటర్లు నిర్దేశించామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మంత్రి అదనపు కార్యదర్శి ఖుష్బూస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఈఓ రాజేందర్, సీపీఓ బాబూరావు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వ రరావు, డాక్టర్ . హిమబిందు, తదితరులు పాల్గొన్నారు..

## బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ ను కలిసిన - వంశరాజ్ సంఘం నాయకులు....



పరిగి రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్): ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్,లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కమిషన్ ముఖ్య సమావేశంలో భాగంగా వంశరాజ్ కుల సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళీ కృష్ణ, చిందం పాండు,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నాగసారం రమేష్,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,ల ఆధ్వర్యంలో వంశరాజ్ కులానికి పాత పేరు తిట్టు పదంగా ఉండడం వల్ల, దానిని 30 ఏళ్ల క్రితం ప్రభుత్వం "వంశరాజ్"గా మార్చి ఉత్తర్వులు జారీ చేసింది.అయితే, పాత పేరును పూర్తిగా నిషేధించి,భవిష్యత్తులో కూడా మళ్ళీ పాత పద్దతి పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం చేయాలని బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్,కు వినతి పత్రం అందజేశారు.మిషన్ ఛైర్మన్ జి.నిరంజన్,ఈ ప్రతిపాదనకు వెంటనే సానుకూలంగా స్పందించి,ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ భాగంగా కమిషన్ సభ్యులు రాయపోలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ,లకు సంఘం తరఫున శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెరుగు పాండు,ఎల్లయ్య,పి.కిష్టయ్య, లోకేష్,రవి,హనుమంత, శేఖర్,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు
## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తికావస్తున్న పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా మహాలక్ష్మి కల్యాణ లక్ష్మి తులం బంగారం ఇందిరమ్మ ఇండ్లు ఇలా చెప్పుకుంటే పోతే ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. ఆయనప్పటికీ విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవడం కాంగ్రెస్ పార్టీకే సిగ్గుచేటని విమర్శించారు. సంబరాల్లో ఉన్న చిత్తశుద్ధి హామీలను అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ తర్వాత విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవాలని డిమాండ్ చేశారు.

## ముదిరాజుల సంక్షేమానికి
## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) నవంబర్-21: పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో జాతీయ మత్స్యశాఖ దినోత్సవ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మత్స్యశాఖ లోగోను ఎమ్మెల్యే విజయరమణ రావు ముదిరాజ్ కులస్తులతో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మత్స్యశాఖ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూముదిరాజులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముదిరాజులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తుందన్నారు. గ్రామాల్లో చెరువులు అన్యక్రాంతం అవుతున్నాయని అన్యక్రాంతమైన భూములను గుర్తించి చెరువు సరిహద్దులు ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముదిరాజులకు ఉచిత చేపల పంపిణీ కోసం 500 కోట్లు ఖర్చు పెడతామని చెప్పిందని కానీ ముదిరాజులకు ఉచిత చేప పిల్లల కోసం 60 కోట్లే ఖర్చు పెట్టి 500 కోట్లు ఖర్చుపెట్టినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే యాసంగికి నాణ్యమైన చేపలను ముదిరాజు సోదరులకు అందిస్తామని అన్నారు. ముదిరాజులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిల్వలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్. మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్. మాజీ ఎంపీటీసీ సుంకం నిర్మల మల్లారెడ్డి. ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తూడి సదయ్య, ఉపాధ్యక్షులు కల్వాల తిరుపతి. ప్రధాన కార్యదర్శి పెండం సతీష్, మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు మహిళలు ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి/ (శుభోదయం న్యూస్): వివరాల్లోకి వెళితే...ఈ రోజు మంథని ఎస్ఐ రమేష్ నమ్మ దగిన సమాచారం మేరకు ఇద్దరు మగ వ్యక్తులు నిషేధిత గంజాయి అక్రమంగా కల్గి ఉన్నారని సమాచారం రాగా సిబ్బంది కే.సంతోష్ కుమార్, డి.రమేష్, సి హెచ్.వెంకటేశ్వర్లు, డి .అనిల్ కుమార్ లతో కలిసి మధ్యాహ్నం సమయం లో వెళ్లగా కుచిరాజ్ పల్లి గ్రామ శివారు లో గల బాలాజీ రియల్ ఎస్టేట్ ప్లాట్ నందు, గెస్ట్ హౌస్ వద్ద అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు చేతిలో నీలం రంగు కవర్తో కనిపించారు వారు పోలీస్ వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకొని కవర్లో ఎమి ఉందని అడుగగా అందులో ఎండిపోయిన మొగ్గలు మరియు పువ్వులు గల గంజాయి ఉన్నదని తెలిపినారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకోని పంచుల సమక్షంలో విచారించగా తన పేరు నక్క ప్రేమస్ %ం/శ్రీ%.సమ్మయ్య , వయసు.24 సంవత్సరాలు , కులం : మాదిగ, వృత్తి.కూలి, నివాసం. కుచిరాజ్ పల్లి, మంథని అని తెలిపి, అతని వద్ద నీలం రంగు పాలిథిన్ కవర్ లో గల మరొక ముదురు నీలం రంగు కవర్లో గంజాయి ఉన్నదని, తనకు గత 5 సంవత్సరాల నుండి గంజాయి తాగే అలవాటు ఉందని, నాతో పాటు నా స్నేహితుడు అయిన లక్కెపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అర్బత్ కి కూడా గంజాయి తాగే అలవాటు ఉందని, మేము ఇద్దరం పలుమార్లు కలసి గంజాయి కొనుక్కొని వచ్చి కొంత మేము తాగి, మిగిలినది చిన్న చిన్న పాకెట్స్ చేసి, ఒక్కొక్క ప్యాకెట్ ధర .500/- కు అమ్మి డబ్బులు పంచుకునే వాళ్ళము అని, అందద ఇరువైరోజుల క్రిందట మేము ఇరువురము లిసమీర్ %=/శ్రీ%.యటపల్లి గ్రామం, సిరువంచ మండలం, మహారాష్ట్ర అను అతని వద్ద రెండు కిలోల గంజాయి ని కొనుక్కొని వచ్చి మా స్నేహితులైన రత్నబన్నీ, కళ్యాణ్, శివ మరియు రమేష్ లకు కొంత గంజాయిని అమ్మి, మిగిలిన గంజాయి మా వద్ద ఉంచుకొని అందులో కొంత మేము

## 50 పడకల భవన నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వద్ద మరో 50 పడకల భవన నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాల పురోగతి టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి. మంథని. పెద్దపల్లి. నంది మేడారం పరిధిలో జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల స్థితిగతుల పై సమీక్షించిన కలెక్టర్ వేగవంతంగా వాటిని పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ స్థలం అందుబాటులో ఉన్నందున మరో 50 పడకల భవన నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ..ఎస్ ఇ దేవేందర్. డీఈ రవీందర్. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్. సంబంధిత అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తోంది
### గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో - బాల గౌడ్ (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తుందని గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం వద్ద సిసి రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించి ఆలయ ఆవరణలో ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన సందర్భంగా




ఆయన విలేకరులతో మాట్లాడారు. అంతకుముందు అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంకుంట నర్సారెడ్డితో పాటు ఎలక్షన్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నర్సారెడ్డి మాట్లాడుతూ ఇది గడీల పాలన కాదు ప్రజలక అందుబాటులో ఉండే విధంగా ప్రజాపాలనను అందిస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూప్రాన్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలు అతి ముఖ్యమైన కోర్ట్ మన తూప్రాన్ పట్టణానికి వచ్చిందన్నారు. ఆర్డిఓ ఆఫీస్ రాగానే ప్రజల సమస్యలు తీరుతాయనే విధంగా ఇక్కడ కోర్టు ఉంటే బాగుంటుందని భావించి కోర్టు ఆర్డర్ తీసుకొచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో ఇక్కడనే కోర్టును నిర్మించుకునేందుకు ప్రభుత్వం శాంక్షన్ చేసిందని తెలిపారు. మన మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ చేతుల మీదు గా తూప్రాన్ పట్టణంలో ఎక్కడ చూసిన అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని నర్సారెడ్డి మామిళ్ల జ్యోతి కృష్ణను అభినందించారు. అలాగే మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోపే మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ విద్యుత్ వినియోగ దారులందరికి ఉచిత విద్యుత్ అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం 10 ల కాలంలో ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. మేము పథకాలను అమలు చేసి బీర్ ఎస్ పార్టీ బదలాం చేస్తుందని నర్సారెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, మాజీ డిసిసిబి జిల్లా చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, రఘుపతి, రవీందర్ రెడ్డి, నారాయణ గుప్తా, భానపురం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తో పాటు పాలూరు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## షేరి పంజాబీ ధాబాలో ఎన్ఫోర్స్మెంట్ దాడులు
## 128 గ్రాముల మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్న ప్రత్యేక బృందం



మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో - బాల గౌడ్ (శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా మండల కేంద్రమైన మాసాయిపేటలో ని 44వ జాతీయ రహదారి పై ఉన్న శేరి పంజాబీ ఫ్యామిలీ దాబాలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రత్యేక బృందం దాడులు నిర్వహించారు. హేరా యిన్ తయారీకి వాడే 128 గ్రాముల మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దాబాలో పని చేసే మేనేజర్ రవీందర్ సింగ్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తామని సీఐ వీరారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ లు తెలిపారు.

## మాల ధారణ భక్తులకు ఉచిత భోజన పంపిణీ చేయడం దైవ సేవతో సమానం

ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):మాల ధారణ భక్తులకు ఉచితంగా భోజన పంపిణీ చేయడం దైవ సేవతో సమానమని ఎన్ డి ఏ కార్యాలయ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి చేపట్టిన ఈ భోజన పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈనెల17 వ తేదీ నుండి 41 రోజులపాటు మాల ధారణ వేసిన భక్తాదులందరికి ఉచిత భోజన పంపిణీ చేయడం పట్ల డోల రాజారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని మానవతను గుర్తిస్తూ,హిందూ ధర్మాలకు చేయూతనిస్తున్నట్టు వంటి డోలా రాజారెడ్డి సేవలు గర్వించదగ్గమని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 600 మందికి పైగా మాల ధారణ భక్తాదులకు రుచితో కూడినటువంటి భోజనం పంపిణీ చేయడం నిజంగా సంతోషించే తగ్గ విషయం అని తెలిపారు. ఆ మాల ధారణ భక్తాదులు యొక్క ఆశీస్సులు, దైవ ఆశీస్సులు డోలా రాజారెడ్డికి ఎల్లప్పుడూ ఉంటాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్యామ్ రావు, మహేష్, పామిశెట్టి శివశంకర్ తో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ టెలివిజన్ డే టెలివిజన్ రూపకర్త జాన్ లోగి బె యర్డ్ కు నివాళి



ఒంగోలు, (శుభోదయం న్యూస్):ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ లో ఒంగోలు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ మెకానిక్ అసోసియేషన్, ఒంగోలు ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ముందుగా అసోసియేషన్ జెండాను సంస్థ గౌరవ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు ఆవిష్కరించారు. టీవీ రూపకర్త జాన్ లోగి బెయిర్డ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ 1927 సెప్టెంబర్ 7న జాన్ లోగి



బైర్డ్ టీవీ కనిపెట్టి ప్రపంచానికి ఎంతో మేలు చేశారని అన్నారు. బ్లాక్ అండ్ వైట్ లో కనిపెట్టిన టీవీ కాలానుగుణంగాకలర్లో ఆధునికత సంతరించుకుంటుందని అన్నారు.టీవీ మెకానిజం పై ఆధారపడ్డ ఎంతోమంది ఇప్పుడు ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. కొత్త కొత్త మోడల్స్ వస్తున్నా కానీ వాటి స్పేర్ పార్ట్స్ దొరకడం లేదని,దీనివల్ల టీవీ రంగాన్నే నమ్ముకున్నమెకానిక్కు లు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం టీవీ మెకానికుల ఆర్థిక స్థితిగతులను ఆలోచించి వారికి సహకారం అందించాలని పేర్కొన్నారు. కొత్తగా వస్తున్న టెక్నాలజీకి టీవీ మెకానికులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం బ్యాంకుల ద్వారా అందించినట్లయితే వారి ఉపాధి కోల్పోరని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ మెకానిక్ శివకుమార్ ను శాలువా పూలమాలతో సత్కరించార సిఐటియు నాయకులు గంటెన పల్లె శ్రీనివాసరావు, అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారాజు, ఒంగోలు ఎలక్ట్రానిక్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి కె. చిరంజీవి,హుస్సేన్ భాష,సురేష్ కుమార్,బుజ్జి, వెంకటేశ్వర్లు, జయరాజ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి పి.ఎల్.వి బాబురావు కోట



రాజుపాలెం, (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు,జిల్లా న్యాయసేవాధికార సంస్థ గుంటూరు వారి సూచనల ప్రకారం సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాను మేరకు రాజుపాలెం మండలం, కోట నెమలిపూరి గ్రామంకొండమోదులోని విద్యార్థి జూనియర్ కళాశాలలో డైరెక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్ బాబురావు కోట న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చదువుకునే రోజుల్లోనే మత్తు పదార్థాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు, పెద్దలు చెప్పిన మాటలు పిల్లలు వినాలని మద్యం,డ్రగ్స్ గంజాయి, మత్తు పదార్థాలకు యువత ఎంత దూరంగా ఉంటే అంత మంచిది అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు, కావున దేశ భవిష్యత్తు బాగుండాలంటే యువత చెడు వ్యసనాలకు



లోను కాకుండా చక్కగా చదువు కొవాలని సూచించారు. అద్యాపకులు చెప్పిన మాట విని, బాగా కష్టపడి చదివి ఉన్నత విద్యావంతులుగా మారాలన్నారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. జూనియర్ విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు సరిగ్గా మెలగాలని, ర్యాగింగ్ లాంటి భూతాలు కళాశాలలో జరగకూడదని అన్నారు. సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930కు ఫోన్ చేసి కంప్లైంట్ ఇవ్వాలని అన్నారు. అత్యవసర సమయాలలో పోలీసులకు 100, అగ్నిప్రమాద సంభవించినప్పుడు 101, అత్యవసర వైద్య సేవల కొరకు 108, ఉచిత న్యాయ సేవలు కొరకు 15100 నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ యొక్క విధానాలను ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మరియు కరస్పాండెంట్ సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ వినయ లక్ష్మి, నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ అధ్యక్షుడు గరికపాటి శంకర్రావు, కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు, అధ్యాపకులు మూర్తి, మేరీ తదితరులు పాల్గొన్నారు.c

# ప్రభుత్వ సొమ్ము.... ప్రైవేటు పాలు.....

ప్రభుత్వ కళాశాలలో... ప్రవేట్ స్కూల్ ను నడిపిస్తున్న యాజమాన్యం నిర్వాహకులు

ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ స్కూలు

పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు




కారంపూడి, మండలం రిపోర్టర్ కె. సాగర్ (శుభోదయం న్యూస్): ఆస్తులు ప్రభుత్వాన్ని.. అనుభవించేది ప్రైవేట్ వ్యక్తులు. పట్టణానికి ప్రధాన రహదారిలోని మెయిన్ సెంటర్లో కోట్ల విలువ చేసే భూమిని కొందరు స్కూలు పేరుతో ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.. ఇంత జరుగుతున్న ఆయా శాఖ అధికారులు మాత్రం పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. కారంపూడి పట్టణంలోని నడిబొడ్డున ఈ తంతు జరుగుతున్న విద్యాశాఖ మరియు జిల్లా పరిషత్ అధికారులు సైతం మౌనం దాల్చటం పై పలు విమర్శలకు వస్తున్నాయి. ప్రభుత్వం అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో అక్షర ఇంగ్లీష్ మీడియం ప్రవేట్ స్కూల్ యాజమాన్యం నిర్వాకులు పాఠశాలను నడుపుతున్నారు. ఇది ఎక్కడో కాదండి బాబోయ్.. కారంపూడి పట్టణంలో పాతబడిన ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్షర ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూలును నిర్వహిస్తున్నారు . ఇంత జరుగుతున్నా కానీ విద్యాశాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడంతో మండల ప్రజలు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఇలా ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ స్కూల్ ను కూడా నడుపుతారా అని ఇప్పుడే తెలిసింది అంటూ.. మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వేలల్లో విద్యార్థుల దగ్గర ఫీజు వసూలు చేస్తూ ఇలా ప్రభుత్వ ఆస్తులలో ప్రైవేటు స్కూల్ నడపడం ఆశ్చర్యంగా ఉంది.. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు... ఎంఈఓ 2 రవి కుమార్ ను వివరణ కోరగా జెడ్పి నుంచి ఎలాంటి రాతపూర్వకంగా అనుమతులు పొందినట్టు మాకు ఎలాంటి సమాచారం లేదు.. స్కూల్ యాజమాన్యం ఎలాంటి.. అద్దె చెల్లించడం లేదు. దానిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి.. సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ- 2 రవికుమార్ తెలిపారు.

# శీతాకాలం ఉత్సాహంగా తిందాం!

చలికాలంలో ఉండే బద్ధకాన్ని వదిలించుకునేందుకు, చల్లటి వాతావరణంలో కలిగే జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉండేందుకు మీ డైట్లో ఈ మెనూ ఉండేలా చూసుకోండి.



### చేప కొవ్వు

కొవ్వు అధికంగా ఉండే చేపలను వారానికి ఒకసారి తప్పకుండా తినండి. వీటిలో ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఒత్తిడి, ఆందోళన వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు చురుకుదనాన్ని ప్రభావితం చేసే న్యూరోట్రాన్స్మీటర్స్ పనితీరుని మెరుగుపరుస్తాయి. కాబట్టి బద్ధకంగా, నిరుత్సాహంగా ఉండేవాళ్లు కనీసం వారానికి మూడు సార్లు చేపల కూర తింటే మంచిది.

### ఆకు కూరలు

ఆకుకూరల్లో ఉండే విటమిన్ బీ-9 (ఫోలేట్) మెదడులో సంతోషాన్ని కలిగించే సెరటోనిన్ని ప్రభావితం చేస్తుంది. పాలకూర, కాలే (లీఫ్ క్యాబేజ్)లతోపాటు మిగతా ఆకుకూరలు కూడా తినొచ్చు. ఆకుకూరల్లో యాంటి ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాబట్టి అన్ని రకాల ఆకు కూరలూ తీసుకునే ప్రయత్నం చేయాలి. అస్తమా, జలుబు, దగ్గు, గొంతునొప్పి తరచుగా బాధిస్తుంటే ప్రతి రోజూ ఏదో ఒక పూట ఆకుకూర ఉండేలా చూసుకోవాలి.

### మేలుచేసే బ్యాక్టీరియా

జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పని చేయడం వల్ల సాధారణ అలర్జీలు దరిచేరవు. అంతేకాదు శీతాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు వ్యాధినిరోధ శక్తిని పెంపొందించుకోవాలి. ఇందుకోసం జీర్ణవ్యవస్థలో మేలుచేసే బ్యాక్టీరియా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. మజ్జిగ, పెరుగు, యోగర్ట్ తీసుకుంటే మంచిది.

### పుల్లని పండ్లే మేలు

పండ్లు తింటే ఆరోగ్య మెరుగవుతుందనే అవగాహన అందరికీ ఉంది. అలాగే శీతాకాలంలో పుల్లని పండ్లు తింటే అలర్జీ (జలుబు, తుమ్ములు) వస్తుందనే అపోహ కూడా ఉంది. ఆ అలర్జీలను తగ్గించే, వ్యాధినిరోధకతను పెంచడంలో పుల్లని పండ్లకు మరేవీ సాటిరావు. పుల్లని ఫలరసాల్లో విటమిన్-సి అధికంగా ఉంటుంది. బత్తాయి, నారింజ ఫల రసాలను తరచుగా తాగుతూ ఉంటే శీతాకాలంలో బలుబు సమస్య రాదు.

### దుంపలు మరువొద్దు

ఎక్కడికి పోయినా మన మూలాలు మరచిపోవద్దని చెబుతారు. ఆరోగ్య విషయంలోనూ అంతే. దుంప(వేర్లు)ల్లో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. పిండి పదార్థాలతోపాటు ఫైబర్ కూడా వీటిలో ఉంటుంది. క్యారెట్, బీట్రూట్, ఆలుగడ్డలు, చామగడ్డలు వంటి దుంపకూరల్ని తప్పక తినాలి.

### హెర్బల్ టీ

శీతాకాలంలో వేడివేడి టీలు ఎక్కువగా తాగుతారు. పాలతో చేసిన టీ, కాఫీల కంటే హెర్బల్ టీలు తాగితే ఎక్కువ మేలు జరుగుతుంది. లెమన్ టీ, చామంతితో చేసిన టీ తాగితే ఆందోళన వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గుతాయి. హెర్బల్ టీ తాగితే నాడీ వ్యవస్థ మెరుగవుతుంది. గురక సమస్య కూడా తగ్గుతుంది.

# మార్కెట్లకు అదానీ షాక్



సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్పై వచ్చిన దాదాపు రూ.2,240 కోట్ల (265 మిలియన్ డాలర్లు) లంచం ఆరోపణలు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లను ఒక్కసారిగా కుదిపేశాయి. అమ్మకాల ఒత్తిడిలోకి మదుపరులుఒక్కరోజే గ్రూప్ విలువ రూ.2.20 లక్షల కోట్లు ఆవిరిలంచం, నేరారోపణలతో 23% వరకు నష్టపోయిన కంపెనీల షేర్లుముంబై, నవంబర్ 21: సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్పై వచ్చిన దాదాపు రూ.2,240 కోట్ల (265 మిలియన్ డాలర్లు) లంచం ఆరోపణలు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లను ఒక్కసారిగా కుదిపేశాయి. దీంతో అదానీ సంస్థల షేర్లన్నీ భీకర నష్టాలకు లోనయ్యాయి. ఫలితంగా ఈ ఒక్కరోజే రూ.2.20 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోయింది. ఇది గత ఏడాది హిండెన్బర్గ్ రిపోర్ట్ కారణంగా గ్రూప్ సంస్థలకు వచ్చిన నష్టాల కంటే రెట్టింపునకుపైగా ఉండటం గమనార్హం. ఏడాది కనిష్ఠానికి.. ఈ కేసులో అమెరికాలో గౌతమ్ అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో మదుపరులు ఆయనకు చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో ఆయా కంపెనీల షేర్ల విలువ వేగంగా పడిపోయింది. ఇలా మొత్తం 10 సంస్థల మార్కెట్ విలువ రూ.2,19,878.35 కోట్లు కరిగిపోయింది. ఈ క్రమంలో గడిచిన కొన్ని వారాలుగా భారీగా పుంజుకున్న అదానీ గ్రూప్ షేర్లకు గురువారం పెద్ద దెబ్బే తగ్గిలినైట్టైంది. అదానీ ఎంటర్ప్రైజెస్ షేర్ విలువ అత్యధికంగా 22 శాతానికిపైగా నష్టపోయింది.

### క్రెడిట్ రేటింగ్కు దెబ్బ

లంచాలకు సంబంధించి గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణలు అదానీ గ్రూప్ క్రెడిట్ రేటింగ్ను ప్రభావితం చేస్తాయని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తెలిపింది. ఈ క్రమంలోనే ఇకపై అదానీ గ్రూప్ నిధుల సమీకరణకు వెళ్తే.. దాని సంస్థల ఆర్థిక స్థితిగతులను మదించేటప్పుడు ఆయా కంపెనీల్లోని పాలనాపరమైన అంశాలనూ తప్పకుండా లోతుగా పరిశీలిస్తామని గురువారం మూడీస్ స్పష్టం చేసింది. 'ముడుపులపై అదానీ గ్రూప్ చైర్మన్, ఇతర సీనియర్ అధికారులపై వచ్చిన నేరారోపణలు.. ఆ గ్రూప్ కంపెనీల రుణ పరపతిని దిగజారుస్తాయి' అని మూడీస్ రేటింగ్స్ పేర్కొన్నది.

### ఎల్ఐసీకి రూ.8,567 కోట్ల నష్టం

దేశీయ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. అదానీ గ్రూప్ సంస్థల్లో అత్యధికంగా పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసీకి.. తాజా పరిణామాలతో ఏకంగా రూ.8,500 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది మరి. ఏసీసీ లిమిటెడ్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్లో 1.36 శాతం నుంచి 7.86 శాతం వరకు ఎల్ఐసీకి వాటాలున్నాయి. మంగళవారం స్టాక్ మార్కెట్ ముగిసే నాటికి రూ.54,861 కోట్లుగా ఉన్న అదానీ గ్రూప్ స్టాక్స్లో ఎల్ఐసీ పెట్టుబడులు.. గురువారం మార్కెట్ ముగిసే నాటికి రూ.46,294 కోట్లకు పరిమితమయ్యాయి.

### ఒత్తిడిలో ఫండ్స్

అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు రూ.43వేల కోట్లకుపైగా పెట్టుబడులను పెట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి చెందిన ఆస్తులు గత నెల అక్టోబర్ 31 నాటికి రూ.43,456 కోట్లుగా ఉన్నాయి. ఎన్డీటీవీ మినహా మిగతా అన్ని అదానీ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఇన్వెస్ట్ చేశాయి. దీంతో ప్రస్తుతం ఈ పెట్టుబడులన్నీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

### తప్పించుకోలేడు..

గౌతమ్ అదానీ, మరికొందరిపై వచ్చిన నేరారోపణలు తీవ్రమైనవేనని, వీటివల్ల అదానీ గ్రూప్నకు ఆర్థికంగా, పరపతిపరంగా ఇబ్బందులు తప్పకపోవచ్చని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఈ వ్యవహారంలో సెటిల్మెంట్కు అవకాశాలున్నా.. అమెరికా కోర్టులోనే అదానీ గ్రూప్ పోరాడాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది హిండెన్బర్గ్ కేసులో భారతీయ కోర్టుల నుంచి వచ్చిన ఉపశమనం మాదిరే అమెరికా కోర్టుల నుంచీ వస్తుందనుకోవద్దని, అక్కడి చట్టాలు చాలాచాలా కఠినంగా ఉంటాయని పేర్కొంటున్నారు. లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నా.. క్రిమినల్ ఆరోపణల నుంచి బయటపడటం అంత ఈజీ కాదని తెలియజేస్తున్నారు. ఇదిలావుంటే ఈ కేసులో అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు, సహాయం తీసుకుంటామని, ఇవన్నీ నిరాధార ఆరోపణలేనని అదానీ గ్రూప్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

శుభోదయం

## సంపాదకీయం

# ముంచుకొస్తున్న అణుయుద్ధం!

**(విశ్లేషణ)**

ప్రపంచం అణు యుద్ధానికి చేరువలో ఉందా? తాజా పరిణామాలు చూస్తే అదే భయం కలుగుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయంతో రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడుతుందని, పశ్చిమాసియా కల్లోలం నివారించబడుతుందని ప్రపంచ దేశాలు భావిస్తున్న తరుణంలో మంగళవారం (నవంబర్ 19) ఒక్క రోజులోనే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించి మంగళవారం నాటికి సరిగ్గా 1000 రోజులు పూర్తి కాగా, రష్యాపై అమాంతంగా అమెరికా దీర్ఘశ్రేణి ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టం (ఎటిఎసిఎంఎస్) బాలిస్టిక్ క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించి దాడులు ముమ్మరం చేయడం విస్మయం కలిగిస్తోంది. ఈ క్షిపణులను ఉక్రెయిన్ యుద్ధంలో వినియోగించడం ఇదే మొదటిసారి. వీటిని వినియోగించుకోడానికి అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనుమతించిన స్వల్ప కాలంలోనే ఉక్రెయిన్ అమెరికా క్షిపణులతో రష్యాపై దాడికి పాల్పడింది. ఈ క్షిపణులు రష్యాలోని 300 కిమీ దూరం వరకు లక్షాన్ని సాధించగలవు. 1962 క్యూబా క్షిపణి సంక్షోభం తరువాత ఇంతవరకు అణువివాదం తలెత్తలేదు. మళ్లీ ఇప్పుడు అణువివాదం ముంచుకొస్తోంది.ఈ దాడులకు రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ దేశంపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల దాడికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడమంటే యుద్ధానికి మరింత ఆజ్యం పోయడమేనని ఆయన మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అణ్వస్త్ర వినియోగానికి సిద్ధమవుతున్నారు. పశ్చిమ దేశాలు తమ దేశంపైకి నేరుగా దాడికి పాల్పడితే అణ్వాయుధాలు ప్రయోగించడానికి వీలుగా అణుముసాయిదాను సవరించారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏదేశమైనా తమపై దాడికి పాల్పడితే దాన్ని ఆ కూటమి దాడిగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. రష్యా వద్ద వేలాదిగా అణ్వాయుధాలు పోగుపడి ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో అణువార్ హెడ్స్ ఉన్న దేశం రష్యాయే. 1994లో సోవియెట్ నుంచి విడిపోయే సమయానికి ఉక్రెయిన్ వద్ద కూడా భారీగానే అణ్వాయుధాలు ఉండేవి. కానీ రష్యాతో ఒప్పందంలో భాగంగా తన అణ్వాయుధాలన్నిటినీ ఉక్రెయిన్ నాశనం చేసింది. అందుకనే అమెరికాతో పాటు అణ్వాయుధాలు ఉన్న అనేక దేశాల సాయాన్ని ఉక్రెయిన్ ఆకాంక్షిస్తోంది. ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ అండదండలతో రష్యాపై ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని ప్రయోగించింది. ఇందులో ఐదింటిని రష్యా కూల్చేసినట్టు, మరో క్షిపణిని నాశనం చేసినట్టు రష్యా ప్రకటించింది. ఇదిలా ఉండగా రష్యా సేనల దూకుడును తగ్గించడానికి ఉక్రెయిన్‌కు మరో ప్రమాదకర ఆయుధాన్ని అందించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. తాజాగా యాంటీ పర్సనల్ మైన్స్‌ను ఉక్రెయిన్‌కు ఇవ్వాలని బైడెన్ నిర్ణయించారు. ఇవి ఒక విధంగా మందుపాతరలు అని చెప్పవచ్చు. కీవ్ తమ భూభాగాలను కాపాడుకోవడానికి ఈ యాంటీ పర్సనల్ మైన్స్ బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా వీటిని భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడం కానీ, అవయవాలు కోల్పోవడం కానీ జరుగుతుంది. ఇలాంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా ఈ మైన్స్‌ను తయారు చేసినట్టు అమెరికా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ మందుపాతరల తయారీనే తాము నిలిపివేసినట్టు అమెరికా ప్రకటించినా ఇప్పుడు ఉక్రెయిన్‌కు వాటిని అందివ్వడానికి సిద్ధపడడం చెప్పుకోదగిన విషయం. బైడెన్ ఇలాంటి నిర్ణయాలు అకస్మాత్తుగా తీసుకున్నారన్నది ప్రశ్న. చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాకుండా అన్ని మార్గాలు మూసివేయడానికే ఈ ప్రయత్నం అన్న అభిప్రాయం ఒకటి వినిపిస్తోంది. బైడెన్ బాధ్యతల నుంచి వైదొలగక ముందే శాంతి ఒప్పందానికి విఘాతం కలిగించడం మరో అభిప్రాయం. తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉక్రెయిన్‌కు సాయం నిలిపివేస్తానని, యుద్ధం ఆపివేస్తానని ట్రంప్ ప్రకటించారు. ఇప్పుడు ఎదురవుతున్న పరిస్థితుల్లో ట్రంప్‌కు తప్పనిసరిగా ఉక్రెయిన్ పక్షాన నిలబడవలసిన పరిస్థితి ఏర్పడేలా బైడెన్ వ్యూహం రూపొందించినట్టు తెలుస్తోంది. అమెరికా తయారీ క్షిపణులను రష్యాపై దాడికి ఉక్రెయిన్ పంపించడంతో రష్యాకు సాయంగా ఉన్న ఉత్తర కొరియా రష్యాకు మరిన్ని ఆయుధాలను పంపించింది. తాజాగా 170 గన్‌లు, 240 రాకెట్లను రష్యాకు ఉత్తర కొరియా తరలించింది. అయితే ఈ ఆయుధాలను వినియోగించే సామర్థం రష్యాకు లేకపోవడంతో వారికి శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర కొరియా నుంచి సిబ్బంది అక్కడికి వెళ్లింది. తాజా పరిణామాలతో మూడో ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం పొంచి ఉందని యూరప్ దేశాలు భయపడుతున్నాయి. అలాంటి పరిస్థితి తలెత్తితే ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని స్వీడన్, ఫిన్లాండ్, నార్వే, డెన్మార్క్ తదితర దేశాలు తమ ప్రజలను హెచ్చరించాయి. స్వీడన్ ఇంటింటికీ హెచ్చరికలతో కూడిన 52 లక్షల కరపత్రాలను పంచడం ప్రారంభించింది. ఎవరైనా దాడికి పాల్పడితే దేశ పరిరక్షణకు మనమంతా సమష్టిగా, ధైర్యంగా పోరాడుదాం అన్న నినాదంతో ప్రజలకు పిలుపునిచ్చింది. ఆహారం, మంచి నీళ్లు, ఇతర అవసరాలు నిల్వచేసుకుని ఉంచుకోవాలని ప్రజలను అప్రమత్తం చేశాయి.

## గ్లోబల్ వాయిస్.. గత ప్రధానమంత్రుల రికార్డులనే బద్దలు కొట్టారు..

# ఆ విషయంలో నరేంద్రమోదీనే టాప్..

విదేశాంగ విధానం అంటే సాధారణ ప్రజలకు సంబంధం లేదనే భావన చాలా మందిలో ఉంటుంది. కాని మోదీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్ల కాలంలో ఆ భావన తొలగిపోయింది. విదేశాంగ విధానపరంగా మోదీ సర్కారు తీసుకున్న చొరవలు అంతర్జాతీయంగా భారత్ స్థాయిని పెంచడంతో పాటు భద్రత, ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేశాయనే చెప్పాలి.. ముఖ్యంగా మోదీ సర్కారు అనుసరిస్తున్న విదేశాంగ విధానం %-% ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతి మార్మోగేలా చేస్తోంది. మోదీ సర్కారు ప్రస్థానంలో దానికి సంబంధించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి%ఴ% అది జీ20 అయినా.. కాప్ 19, జీ7 ఇలా ఏ వేదికైనా భారత్ విధానాలను స్పష్టంచేయడంతోపాటు.. అనేక విషయాలపై ప్రధాని మోదీ క్లారిటీ ఇస్తారు.. అందుకే.. ప్రపంచ దేశాల్లో భారత్ క్రేజ్ విపరీతంగా పెరిగిందని చెప్పవచ్చు. రాష్ట్రానికి, దేశానికి అత్యున్నత రాజ్యాంగ పదవుల్ని నిర్వహించిన మోదీ పాలన తనకంటూ ఓ ప్రత్యేకతను, గుర్తింపును పొందారు.. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తన మార్క్ ను పదిలంగా ఉండిపోయేలా చేశారు.. వేదిక ఏదైనా సరే తన వాగ్దాటితో అందరినీ ఆకట్టుకుంటారు.. భారత్ లక్ష్యాలను సాధించడం కోసం ఎల్లప్పుడూ స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతారు.. అది దౌత్యం అయినా.. వార్నింగ్ అయినా.. ఆయన స్టైలే వేరు.. మూడో సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్రమోదీ.. ప్రపంచంలోనే కీలక నేతల్లో ఆయన ఒకరిగా నిలిచిపోయారు.. అంతేకాకుండా.. మోదీ వాయిస్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తోంది.. అంతేకాకుండా.. పలు దేశాలు సైతం తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానాలు అందుకున్న కీలక నేతల్లో మోదీ ఒకరు.. భారత్ వాయిస్ ను గ్లోబల్ చేసిన ఘనత మోదీకే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.. అయితే.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి విదేశాల్లో అత్యధిక ప్రసంగాలు చేసిన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మరో ఘనతను సాధించారు.. తన గయానా పర్యటన సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోదీ నవంబర్ 21న గయానీస్ పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.. ఇది తన ప్రపంచ దౌత్య రంగంలో మరో ముఖ్యమైన ఘట్టాన్ని సూచిస్తుంది. విదేశీ దేశాల పార్లమెంటులలో భారత ప్రజల తరపున ప్రధాని మోదీ ప్రసంగించడం ఇది 14వ సందర్భం.. విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి అత్యధిక ప్రసంగాలు చేసిన భారత ప్రధానిగా నరేంద్రమోదీ మరో చరిత్రను లిఖించారు. విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి ఆయన చేసిన 14 ప్రసంగాలు మన్మోహన్ సింగ్ చేసిన ప్రసంగాల సంఖ్య కంటే రెట్టింపు.. మన్మోహన్ సింగ్ 7 ప్రసంగాలు మాత్రమే చేశారు.



ఇందిరాగాంధీ నాలుగుసార్లు విదేశీ చట్టసభల్లో ప్రసంగించగా, జవహర్‌లాల్ నెహ్రూ మూడుసార్లు ప్రసంగించారు. రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇలా రెండు ప్రసంగాలు చేయగా, మొరార్జీ దేశాయ్, పివి నర్సింహారావు వంటి వారు ఒక్కసారి మాత్రమే ప్రసంగించారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. సంవత్సరాలుగా, ప్రధాని మోదీ అమెరికా నుంచి యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఆసియా వరకు ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత సభలలో ప్రసంగాలు చేశారు. ఖండాంతరాలు దాటిన అతని ప్రసంగాలు.. ప్రపంచ వేదికపై భారతదేశ గుర్తింపు పెరుగుతుందనడానికి నిదర్శనం.. యుఎస్ కాంగ్రెస్ ఉమ్మడి సెషన్‌లో ప్రధానమంత్రి రెండుసార్లు ప్రసంగించారు %-% 2016లో, ఆపై మళ్లీ 2023లో ప్రసంగించారు. 2014లో, %ూవీ% ఆస్ట్రేలియా %-% ఫిజీ పార్లమెంటులను ఉద్దేశించి ప్రసంగించారు. 2015లో బ్రిటన్ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆఫ్రికాలో, %ూవీ% 2015లో మారిషస్ జాతీయ అసెంబ్లీని, 2018లో ఉగాండా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు. ఆసియాలో, 2014లో భూటాన్ పార్లమెంట్, నేపాల్ రాజ్యాంగ సభ, 2015లో శ్రీలంక, మంగోలియా, ఆఫ్ఘనిస్తాన్ పార్లమెంట్‌లు, 2019లో మాల్దీవుల పార్లమెంటు సంయుక్త సెషన్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. తాజాగా.. ప్రధాని మోదీ.. గయానాలో పర్యటించడంతోపాటు.. అక్కడి పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. 1968 తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి..

# మహా సమరం.. 3 దశాబ్దాల తర్వాత అత్యధిక పోలింగ్ శాతం నమోదు.. దేనికి సంకేతం?



మహారాష్ట్ర, ఝార?ండ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సహా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఈనెల 23న (శనివారం) వాటి ఫలితాలు వెల్లడి కానున్నాయి. అన్నింటిలో మహారాష్ట్ర ఎన్నికలనే యావద్దేశం ఆసక్తిగా గమనిస్తోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబై మహా నగరం ఈ రాష్ట్రంలోనే ఉండడం ఒకెత్తయితే, ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత అత్యధిక జనాభా, పార్లమెంట్ స్థానాలు కల్గిన రాష్ట్రం కూడా ఇదే కావడం మరో ఎత్తు. పైగా కొద్ది నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు రాష్ట్రాల్లోనే అధికార భారతీయ జనతా పార్టీ (%దీజ్రీ%)కి ఎదురుదెబ్బ తలిగింది. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ కోల్పోయి మిత్రక్షాలతో కలిపి "నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్" (%చీణూ%) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. మొత్తం 48 పార్లమెంట్ స్థానాల్లో విపక్ష ఇండి కూటమి 30 స్థానాలు గెలుచుకోగా, ఎన్డీఏ కూటమి కేవలం 17 స్థానాలకే పరిమితమైంది. కొద్ది నెలల వ్యవధిలోనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ఓటరు నాడి ఎలా ఉందన్నదే ఇప్పుడు అందరికీ ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

**పెరిగిన పోలింగ్ శాతంపై విశ్లేషణలు**

ఎన్నికలు ముగిశాయో లేదో ఎగ్జిట్ పోల్ అంచనాలు అంటూ విశ్లేషణలు మొదలవుతాయి. మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలపై కూడా అనేక సర్వే సంస్థలు తమ అంచనాలు విడుదల చేశాయి. వాటిలో ఒకట్రెండు తప్ప దాదాపు అన్నీ బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ (మహాయుతి) గెలుపొందుతుందని వెల్లడించాయి. ఏ విశ్లేషణకైనా గణాంకాలు కీలకం. అందులో పోలింగ్ శాతం ఒకటి. గత ఎన్నికల కంటే ఎక్కువగా నమోదైతే.. దాన్ని సాధారణంగా ప్రభుత్వ వ్యతిరేకతగా విశ్లేషిస్తూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో ఈ విశ్లేషణలు తప్పు అని రుజువయ్యాయి. మరి మహారాష్ట్రలో ఈసారి నమోదైన పోలింగ్ శాతం గతం కంటే స్వల్పంగా ఎక్కువగా ఉంది. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 61.44 శాతం పోలింగ్ నమోదవగా.. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో అది 65.02గా నమోదైనట్టు కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ పెరిగిన ఓట్ల శాతం ఎవరి విజయావకాశాలను ఎలా ప్రభావితం చేస్తుందన్నదే ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది.మహారాష్ట్రలో 1995లో నమోదైన 71.7 శాతం ఓట్లే గత మూడు దశాబ్దాల్లో అత్యధిక పోలింగ్ శాతం. మళ్లీ 30 ఏళ్ల తర్వాత భారీ పోలింగ్ శాతం నమోదైంది. బాలీవుడ్ సినీ పరిశ్రమకు కేంద్ర బిందువుగా ఉన్న ముంబైలో సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు, ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలు తరలివచ్చి ఓటు వేయడంతో పాటు మిగతావారికి స్ఫూర్తినిచ్చారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల వద్ద అసౌకర్యానికి తావు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం చేసిన ఏర్పాట్లు కూడా పోలింగ్ శాతం స్వల్పంగా పెరగడానికి దోహదపడ్డాయని భావిస్తున్నారు. ప్రాంతాలవారిగా చూస్తే రాష్ట్రంలోని 36 జిల్లాల్లో కొల్హాపూర్ జిల్లాలో అత్యధికంగా 76.25 శాతం పోలింగ్ నమోదైంది. ఆ తర్వాతి స్థానంలో మావోయిస్టుల ప్రాబల్య గడ్చిరోలి (73.68%) నిలవగా, 72.30 శాతంతో జాల్నా 3వ స్థానంలో నిలిచింది. ముంబై మహానగరంలో అత్యల్పంగా 52.07 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గాలవారిగా చూస్తే ముంబైలోని కొలాబా నియోజకవర్గం 44.49 శాతంతో అత్యల్పంగా నిలిచింది. సహజంగానే పట్టణ ప్రాంత ప్రజలు ఓటు వేయడానికి నిరాసక్తి ప్రదర్శిస్తూ ఉంటారు. ఈ రాష్ట్రంలో పట్టణ జనాభా అధికం. దాదాపు 5.1 కోట్ల మంది అంటే రాష్ట్ర జనాభాలో 45 శాతం పట్టణ ప్రాంతాల్లో నివసిస్తోంది.

**విశ్లేషణకు అందని రెండు పార్టీల్లో చీలికలు**

మహారాష్ట్రలో ఐదేళ్ల కాలంలో రాజకీయంగా అనేక కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (%చీజూ%)లు రెండుగా చీలిపోయాయి. శివసేనలో చీలిక వర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృ వహిస్తుంటే, మరోవర్గానికి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వం వహిస్తున్నారు. ఉద్ధత్వంవ్ కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ (%వీూూ%)లో ఉండగా, ఏక్‌నాథ్ షిండే 'మహాయుతి' (%చీణూ%)లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్సీపీలో శరద్ పవార్ వర్గం కాంగ్రెస్‌తో కలిసి సాగుతుండగా, అజిత్ పవార్ వర్గం ఎన్డీఏలో భాగంగా ఉంది. చీలిక పార్టీలే అసలైన పార్టీలని, పార్టీ ఎన్నికల గుర్తులు వారికే చెందుతాయని కేంద్ర ఎన్నికల సంఘం చెప్పడంతో ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు ఎన్నికల గుర్తు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోలేదు. గుర్తులు మారకపోయినా సరే.. లోక్‌సభ ఎన్నికల్లో ఆశించినన్ని స్థానాలు గెలుపొందలేకపోయారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు చీలిక వర్గాల ప్రభావం ఎంతమేర ఉంటుందన్నది ఎవరి ఊహకు అందడం లేదు.

# కెసిఆర్ కలుపు మొక్క కాదు.. కల్పవృక్షం

మహబూబ్‌నగర్ బ్యూరో: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కలుపు మొ క్క కాదని..కల్పవృక్షం అని మాజీ మం త్రి, సిద్దిపేట ఎంఎల్‌ఎ హరీశ్‌రావు అన్నారు. మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంఎల్‌ఎలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చిట్టెం రాం మోహన్ రెడ్డి, గువ్వల బాలరాజు తదితరులతో కలిసి బుధవారం ఆయన దేవరకద్ర నియోజకవర్గం, సిసికుంట కురుమూర్తి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ..ఇవ్వాల రైతులు టివిల దగ్గర తమ పిల్లలను కూర్చోనీయడం లేదని.. పొరపాటున టివి ఆన్ చేస్తే సిఎం రేవంత్ రెడ్డి బూతు మాటలే వినిపిస్తున్నాయని, ఒక సిఎంగా ఉండి ఆ బూతులు ఏంది.. అలా మాట్లాడవచ్చునా? అందుకే కెసిఆర్ రైతు సిఎం అయితే, రేవంత్‌ను బూతుల సిఎం అని జనం అంటున్నారని ఎద్దేవా చేశారు. 'కురుమూర్తి స్వామి మీద ఒట్టేసి చెబుతున్నా .. ఆగస్టు పదిహేనులోగా రైతు రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు మాటిచ్చారు.. మరి ఆ మాటపై నిలబడ్డారా.. నేను వస్తూ వస్తూ నిల్విడి గ్రామంలో రుణమాఫీ అయ్యిందా అని రైతులను అడిగాను.. వారు కాలేదు' అని అన్నారని తెలిపారు. ఇటీవల రేవంత్ రెడ్డి కురుమూర్తి స్వామి దర్శనానికి వచ్చారని, అయితే మాటతప్పానని కురుమూర్తి స్వామి దగ్గర ప్రాయశ్చిత్తం చేసుకుంటారని అనుకున్నాను..కానీ ఆయన చేసుకోలేదని వ్యాఖ్యానించారు. 'వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని బాండ్ పేపర్ మీద రాసిచ్చారు%ఴ% కనబడిన చర్చిల మీద, దర్గాలు, దేవాలయాల మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తానన్నారు.. మాట మీద నిలబడ్డారా? సిఎం రేవంత్‌కు మాటలు ఎక్కువ చేతులు తక్కువ' అని మండిపడ్డారు. కాంగ్రెస్ వరంగల్ సభలో సిఎం 45 నిమిషాలు ప్రసంగం చేస్తే కెసిఆర్‌ను 50 సార్లు గుర్తు చేసుకున్నారని..అంటే రేవంత్‌కు నిద్రలో కూడా కెసిఆరే గుర్తుకు వస్తున్నారని, అయినా కెసిఆర్‌ను లేకుండా చేస్తానంటున్నారని ధ్వజమెత్తారు. 'పాలకుడే పాపం చేస్తే ఆ రాజ్యానికే అరిష్టం అంటారు%ఴ%పాలకుడు దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పిన పాపాత్మున్ని కాపాడాలని కురుమూర్తి స్వామిని దర్శించుకొని కోరుకున్నాం' అన్నారు. 42 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి ఈ పుణ్యాత్ముడు 20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. ఇప్పటికీ సగం కంటే ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ కాలేదని విమర్శించారు. 'గిదంతదానికి హరీశ్‌రావు రాజీనామా చెయ్.. అంటున్నారు. నేను రెడీగానే ఉన్నా.. రైతులకు మేలు జరిగితే రాజీనామాకు సిద్ధంగా ఉన్నా' అని అన్నారు. వరంగల్‌లో గతంలో ఇదే పార్టీ రైతు డిక్లరేషన్ చేసింది.. ఇందులో 9 రకాల హామీలు ఇచ్చారన్నారు. మరి ఇందులో ఒక్కటైనా అమలు చేశావా అని నిలదీశారు. 'వరంగల్ డిక్లరేషన్‌లో రైతు బంధు పదిహేను వేలన్నారు..అది అమలు కాలేదు..అన్ని రకాల పంటలకు బోనస్ అన్నారు.. రైతు రుణమాఫీ అన్నారు ..సగం కౌలు రైతులకు న్యాయం చేస్తామన్నారు%ఴ%.రైతు కూలీలలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. ఇదీ అమలు కాలే%ఴ% ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటంటే అమలు చేశావా' అంటూ నిలదీశారు. 'ఇవ్వాల మహబూబ్ నగర్ జిల్లా ప్రజల పరువు తీస్తున్నారు.. పాలమూరు ప్రజలు అంటే నీతి%ఎ%ంతులు, మాట తప్పనోళ్లు..కానీ ఈ జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి మాట తప్పి పాలమూరు పేరును చెడగొడుతున్నారు' అని విమర్శించారు. ప్రతిపక్షంపై పగ పట్టడం.. ప్రజలకు దగా చేయడమే రేవంత్ ఎజెండా అని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత రైతు బంధు, కెసిఆర్ కిట్లు..న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ పండుగ చీరలు, గొల్ల కుర్మలు గొర్రెలు, బిసి బంధు, దళిత బంధు ఇలా అన్నీ కోల్పోయింది నిజం కాదా అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రకాల ట్యాక్స్‌లు వచ్చాయన్నారు. బిల్లులు కావాలంటే 8 నుంచి 10 శాతం ట్యాక్స్ కట్టాల్సి వస్తోందన్నారు. ఇళ్లు కట్టాలంటే ఆర్ ట్యాక్స్ వచ్చిందన్నారు. చదరపు గజానికి వంద రూపాయలు ఇవ్వాలట. కొత్త ట్యాక్సులు వచ్చాయన్నారు. రెండు లక్షలు పైగా ఉన్న వారు రుణం కట్టుకోండంటే రైతులు బంగారు తాకట్టు పెట్టి వడ్డీలు తెచ్చుకొని అప్పు చెల్లిస్తే వారికి ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదన్నారు. రేవంత్ రెడ్డి మెడలు వంచైనాసరే ఆరు గ్యారెంటీలు అమలు చేయిస్తామన్నారు. 'కెసిఆర్ పరిపాలనలో రైతులు మూడు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే. ఇవ్వాల కనీసం లక్ష మెట్రిక్ టన్నుల వడ్లు కూడా పండించుకోలేక పోయారు.. పండించిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.. వడ్లు కొనడానికి చేతకాని సిఎం మద్యాన్ని ఇంకా ఎక్కువ తాపించనందుకు ఎక్సైజ్ వారికి మెమోలు జారీ చేశారు' అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును మూడు నెలలు కష్టపడితే పూర్తి అవుతుందన్నారు. శ్రీశైలంలో ఈ ఏడాది వందల టిఎంసిల నీరు వృధాపోయిందని తెలిపారు. బిఆర్‌ఎస్ హయాంలోనే అన్ని ప్రాజెక్టులు పనులు జరిగాయన్నారు. రైతులకు లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఇళ్లు కట్టకపోగా హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతోందని ఆరోపించారు. ఇది న్యాయమేనా అని నిలదీశారు. ప్రజలు కాంగ్రెస్‌కు గోరీ కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.



# స్పోర్ట్స్ న్యూస్

## ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్



ప్రతిష్ఠాత్మకమైన ఆసియా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలిచింది. బుధవారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో ఆతిథ్య భారత జట్టు 1-0 గోల్ తేడాతో చైనాను ఓడించి ట్రోఫీని సొంతం చేసుకుంది. భారత్ ఈ ట్రోఫీని గెలుచు కోవడం వరుసగా రెండోసారి కావడం విశేషం. కిందటిసారి కూడా భారత్ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. ఈ ఏడాది కూడా టైటిల్ సాధించింది. చైనాతో తుది పోరు ఆసక్తికరంగా సాగింది. భారత్ మెరుగైన ఆటను కనబరిచినా గోల్స్ సాధించడంలో విఫలమైంది. భారత్ వరుస దాడులతో చైనాను ఉక్కిరిబిక్కిరి చేసింది. కానీ పటిష్టమైన డిఫెన్స్‌తో చైనా ఆతిథ్య జట్టు దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కాగా, మొదటి అర్ధ భాగంలో భారత్‌కు నాలుగు పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. అయినా ఒక్కదాన్ని కూడా భారత్ గోల్‌గా మలచలేక పోయింది. ఇదిలావుంటే 31వ నిమిషంలో భారత్ శ్రమ ఫలించింది. స్టార్ క్రీడాకారిణి దీపిక పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచడంలో సఫలమైంది. దీంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.తర్వాత కూడా భారత్‌కు గోల్స్ చేసే పలు అవకాశాలు లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయింది. చైనా గోల్ కీపర్ అసాధారణ ప్రతిభతో భారత్ ప్రయత్నాలు సమర్థంగా తిప్పికొట్టింది. మరోవైపు చైనా కూడా స్కోరును సమం చేసేందుకు తీవ్రంగా శ్రమించింది. కానీ పటిష్టమైన భారత రక్షణశ్రేణిని ఛేదించి గోల్ సాధించలేక పోయింది. చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన భారత్ ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది. చైనా చివరి వరకు గట్టిగా పోరాడినా రన్నరప్‌తో సరిపెట్టుకోక తప్పలేదు. ఈ టోర్నమెంట్‌లో భారత్ అజేయంగా నిలిచి ట్రోఫీని సాధించడం విశేషం. లీగ్ దశలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఆడిన అన్ని మ్యాచుల్లోనూ విజయం సాధించింది. అంతేగాక లీగ్ సమరంలో చైనాను మట్టికరిపించింది. తాజాగా ఫైనల్లోనూ మరోసారి చైనాను ఓడించి మూడోసారి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. ఇదే క్రమంలో దక్షిణ కొరియా పేరిట ఉన్న మూడో ట్రోఫీల రికార్డును సమం చేసింది. బిహార్‌లో రాజ్‌గిర్ వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్‌తో పాటు మలేసియా, చైనా, దక్షిణ కొరియా, జపాన్, థాయిలాండ్ జట్లు పాల్గొన్నాయి. భారత్ లీగ్ దశలో ఐదు మ్యాచుల్లో విజయం సాధించింది. రెండో సెమీఫైనల్లో జపాన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.

## తిలక్‌వర్మ జాక్‌పాట్

### టి20లో మూడో ర్యాంక్

దుబాయి: అంతర్జాతీయ టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ సంచలనం, హైదరాబాదీ తిలక్‌వర్మ జాక్‌పాట్ కొట్టేశాడు. ఐసిసి బుధవారం ప్రకటించిన తాజా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిలక్ ఏకంగా 69 స్థానాలు ఎగబాకి మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టి20 సిరీస్‌లో తిలక్ వరుసగా రెండు శతకాలు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో అసాధారణ బ్యాటింగ్‌తో అదరగొట్టి ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా నిలిచిన తిలక్ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. 806 రేటింగ్ పాయింట్లతో తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. దక్షిణాఫ్రికాపై తిలక్ ఆకాశమే హద్దుగా చెలరేగి పోయాడు. నాలుగు మ్యాచుల్లో 198 స్ట్రైక్‌రుట్‌తో రికార్డు స్థాయిలో 280 పరుగులు సాధించాడు. దీంతో ర్యాంకింగ్స్ తిలక్‌వర్మ టాప్3కి చేరుకున్నాడు. మరోవైపు సిరీస్‌లో పేలవమైన ఫామ్‌తో నిరాశపరిచిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఒక ర్యాంక్‌ను కోల్పోయి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా స్టార్ ట్రావిస్ హెడ్ 855 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కొంతకాలంగా హెడ్ టి20 ఫార్మాట్‌లో అత్యంత నిలకడైన బ్యాటింగ్‌ను కనబరుస్తున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ స్టార్ ఫిల్ సాల్ట్ రెండో ర్యాంక్‌లో నిలిచాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ ఐదో ర్యాంక్‌కు పడిపోయాడు. ఇక సౌతాఫ్రికా సిరీస్‌లో రెండు శతకాలతో అదరగొట్టిన మరో భారత ఆటగాడు సంజు శాంసన్ కూడా తన ర్యాంక్‌ను మెరుగు పరుచుకున్నాడు.



## నా 'పంతం'.. డబ్బు కోసం కాదు.. టీమ్ ఇండియా స్టార్



ఇటీవల విడుదలైన ఇండియన ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఆటగాళ్ల రిటెన్షన్ జాబితాలో అందరినీ ఆశ్చర్యపరిచిన అంశం.. టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ ఒకరిని రిటైన్ చేసుకోకపోవడం.. వికెట్ కీపర్ బ్యాటర్ గా, మరీ ముఖ్యంగా టి20ల్లో విధ్వంసక ఆటగాడిగా ఉన్న అతడు ఆ ఫ్రాంచైజీ కెప్టెన్ కూడా. అలాంటివాడిని ఎందుకు రిటైన్ చేసుకోలేదో? అన్న సందేహం అభిమానులను బాగా వేధించింది. అయితే, దీనివెనుక డబ్బే కారణం అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. చివరకు దీనిపై ఆ క్రికెటర్ స్పందించాడు. వేలం ముగింట కలకలం టీమ్ ఇండియాకు మూడు ఫార్మాట్లలోనూ భవిష్యత్ లో కెప్టెన్ అయ్యే అవకాశం ఉన్నవాడు రిషభ్ పంత్. 27 ఏళ్ల పంత్ ను దాదాపు 8 ఏళ్లుగా టీమ్ ఇండియాలో సభ్యుడు. ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కు ఆడుతున్నాడు. కెప్టెన్ కూడా. పైగా ఈ ఏడాది సీజన్ లో అతడు కారు ప్రమాదం నుంచి కోలుకుని మరీ ఐపీఎల్ లోకి వచ్చాడు. మంచి ఆటతీరు కనబర్చాడు కూడా. అలాంటి పంత్ ను రిటైన్ చేసుకోలేదు ఢిల్లీ. దీంతో ఏదో జరిగిందనే అనుమానాలు కలిగాయి. వచ్చే ఆది, సోమవారాల్లో సౌదీ అరేబియాలోని జెద్దాలో మెగా వేలం నిర్వహించనున్న సందర్భంలో పంత్ ను ఎందుకు కాదనుకున్నారో అతడే స్పందించాడు. తాను కేవలం డబ్బు కారణంగా రిటైన్ అవలేదనే ఆరోపణలను ఖండించాడు. పంత్ కోసం పంజాబ్ కింగ్స్, సీఎస్కే, ఆర్సీబీ వేచి చూస్తున్నాయి. మెగా వేలంలో అందరి దృష్టి అతడిపైనే ఉంది. రూ.25 కోట్లను మంచి అత్యధిక ధర దక్కుతుందని కూడా అంటున్నారు. అయితే, భారత దిగ్గజ బ్యాట్స్ మన్ సునీల్ గావస్కర్ స్పందిస్తూ పంత్ ను ఢిల్లీ ఎందుకు రిటైన్ చేసుకోలేదో చెప్పుకొచ్చాడు. బహుశా రిటెన్షన్ ఫీజులో విషయంలో ఫ్రాంఛైజీతో విభేదించి ఉండొచ్చన్నాడు. అయితే, పంత్ సోషల్ మీడియా వేదికగా దీనిపై స్పందించాడు. ఢిల్లీని వీడడానికి డబ్బుతో సంబంధం లేదన్నాడు. 'నా రిటెన్షన్ డబ్బుతో ముడిపడలేదని కచ్చితంగా చెప్పగలను' అంటూ గావస్కర్ వీడియోకు పంత్ ట్వీట్ చేశాడు. మళ్లీ ఢిల్లీకేనా? కాగా, పంత్‌ను ఢిల్లీ తిరిగి దక్కించుకుంటుందని కూడా గావస్కర్ పేర్కొన్నాడు. ఢిల్లీకి కెప్టెన్ కావాల్సినందున పంత్ నే తీసుకుంటుందన్నాడు. అతడు లేకుంటే కొత్త కెప్టెన్ కోసం వెదకాల్సి వస్తుందని.. కాబట్టి మెగా వేలంలో పంత్ ను ఢిల్లీ దక్కించుకుంటుందని విశ్లేషించాడు.

### కోహ్లికేమైంది...? అతడికీ గాయమేనా..?

## ఏమిటా పోస్ట్ అర్థం?



ఇప్పటికే ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాలతో దూరమయ్యాడు. అత్యంత కీలకమైన వన్ డౌన్ లో యువ బ్యాట్స్ మన్ శుభ్ మన్ గిల్ వేలికి గాయమైంది. రోహిత్ స్థానంలో ఓపెనర్ గా వస్తాడని భావించిన కేఎల్ రాహుల్ కూడా ప్రాక్టీస్ మ్యాచ్ లో దెబ్బ తగిలించుకున్నాడు.. ఇక రెండు రోజుల్లో ప్రతిష్ఠాత్మక బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. పైగా ఇది ఐదు టెస్టుల సిరీస్. 34 ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్ ఇదే తొలిసారి. అయితే, ఇలాంటి సమయంలో స్టార్ బ్యాట్స్ మన్ విరాట్ కోహ్లి పెట్టిన ఓ పోస్ట్ తీవ్ర చర్చనీయం అవుతోంది. అభిమానులు హతాశులు.. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ (బీజీటీ)కి శుక్రవారం నుంచి మొదలుకానుంది. ఈ సిరీస్ తొలి మ్యాచ్ లో రోహిత్ ఆడడం లేదు. గిల్ కు గాయమైంది. పేస్ బౌలర్ బుమ్రా కెప్టెన్ గా చేయనున్నాడు. ఇలాంటి సమయంలో కోహ్లి పాత్ర కీలకం. అయితే, అతడు బుధవారం పెట్టిన ఓ పోస్ట్.. అభిమానుల గుండెలను కాసేపే ఆపేసినంత పనయింది. వెనక్కుతిరిగి చూసుకుంటే.. పురుషుల ఉత్పత్తులకు సంబంధించి బ్రాండ్ 'రాన్ (%ఔతీశీస్త్రఅ%)'ను కోహ్లి స్థాపించిన సంగతి తెలిసిందే. దీనికి పదేళ్లు పూర్తయింది. అప్పటికి కోహ్లి ఇంకా కెప్టెన్ కూడా కాలేదు. దిగ్గజంగా ఎదిగే స్థితిలో ఉన్నాడు. కాగా, "వెనక్కి తిరిగి చూసుకుంటే.. మేం ఎప్పుడూ కాస్త భిన్నంగానే ఉంటాం. ఒక అభిరుచికి మాత్రమే పరిమితం కాలేదు. ఆరంభంలోనే మేమేంటో అందరికీ తెలిసినా.. రెండు సార్లు మిస్ ఫిట్ అయ్యాం. మా ప్రయాణంలో కాలానికి అనుగుణంగా ఎంతో మారాం. మా ప్రత్యేకత మాత్రం అలాగే ఉంది. కొందరు మమ్మల్ని క్రేజీ అనుకున్నారు. కొంతమందికి మేం అర్థమే కాలేదు. మేం అవేమీ పట్టించుకోలేదు. నిరూపించుకునే ప్రయత్నంలో బిజీగా ఉన్నాం" అంటూ ట్వీట్ చేశాడు. ఎన్నో ఎత్తుపల్లాలు గత పదేళ్లలో కోహ్లి ఎన్నో ఎత్తుపల్లాలు చూశాడు. 2014 చివర్లో టెస్టు కెప్టెన్ అయిన అతడు 2022 మొదట్లో పగ్గాలను వదిలేశాడు. అయితే , రాన్ ప్రయాణమూ అంతే సాగిందన్నాడు. కరోనా మహమ్మారి కూడా మమ్మల్ని వణికించలేదన్నాడు. ఇతరుల కంటే భిన్నంగా ఉండటమే తమను ప్రత్యేకంగా మార్చిందని చెప్పుకొచ్చాడు. అదే తమ బలంగా పేర్కొన్నాడు. మరో పదేళ్లు ఇలాగే కొనసాగుతామని.. రాన్: ఓ సరైన వ్యక్తి కోసం" అని కోహ్లి ట్వీట్ చేశాడు. అయితే, ట్వీట్ కోసం వాడిన తెల్లటి బ్యాక్ గ్రౌండ్ టెంప్లేట్.. మొదటి వరుసలోని పదాలు చూసి అభిమానులు షాక్ అయ్యారు. వాస్తవానికి వ్యక్తిగత, కెరీర్ అప్ డేట్ లను పంచుకునేందుకు కోహ్లి ఈ టెంప్లేట్ వాడతాడు. 2022లో టెస్ట్ కెప్టెన్సీ నుంచి దిగిపోతున్నట్లు ఇలానే ప్రకటించాడు. అయితే, ఇటీవల న్యూజిలాండ్ తో స్వదేశంలో మూడు టెస్టుల సిరీస్ లో ఘోరంగా విఫలం కావడంతో కోహ్లికి ఆస్ట్రేలియా సిరీస్ చివరిదని భావిస్తున్నారు. ఇక్కడ నిరూపించుకోకుంటే వేటు తప్పదని అంటున్నారు. అందుకనే కోహ్లి ట్వీట్ వైరల్ గా మారింది.